జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 09 విశాఖపట్నం శుక్రవారం 01 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు నెలకు Rs.25,000/- Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# ఇంటి నుండే రిజిస్ట్రేషన్

## గ్రామ సచివాలయాల్లో ప్రారంభం

## జగనన్న భూహక్కు, రక్షపై సమీక్షలో సిఎం



అమరావతి బ్యూరో :రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇంటినుంచే పూర్తిచేసేవిధంగా నూతన సాంకేతికతను తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమపై గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని గ్రామ సచివాయాల్లో ఈ కార్యక్రమం అమలు జరుగుతోందని చెప్పారు. ఈ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ వ్యవస్థను నేరుగా గ్రామాల్లోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలోనూ సర్వేయరు ఉండే విధంగా దీనిని రూపొందిస్తున్నట్లు తెలిపారు. భూయజమానులకు హక్కుల పరిరక్షణ, రికార్డుల్లో స్వచ్ఛత, కచ్చితత్వం మెరుగుదలకు ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రభుత్వం ఏమి చేసినా తప్పుడు ప్రచారం చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారని అన్నారు ఫేజ్2 సర్వే పూర్తయిన గ్రామాల్లో అన్ని రకాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మొదటిదశ గ్రామాల్లో రిజిస్ట్రేషన్లపై సమీక్ష చేయాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు వేరేచోటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు. భూ వివాదాలు పరిష్కరించేందుకు మండల స్థాయిలో భూ వివాదాల మొబైల్ కోర్టులు కూడా నడిచేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

95 శాతం గ్రామాల్లో డ్రోన్‌సర్వే పూర్తి

రాష్ట్రంలో 13,460 గ్రామాలకుగాను 12,836 గ్రామాల్లో అంటే 95 శాతం డ్రోన్ సర్వే పూర్తయిందని అధికారులు ఈ సందర్భంగా సిఎం దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన పనిని అక్టోబరు 15లోగా పూర్తి చేస్తామని చెప్పారు. 81 శాతం గ్రామాల్లో సర్వే ఇమేజ్ ప్రక్రియ పూర్తయిందని, 60 శాతం గ్రామాల్లో ఓఆర్‌ఐలను జిల్లాలకు పంపించాలన్నారు. 3,240 రోవర్లు సర్వేలో ఉన్నాయని, గతంతో పోల్చుకుంటే 1,620 అదనంగా తెప్పించామని వివరించారు. ఫేజ్2లో భాగంగా రెండువేల గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీకి సన్నాహాలు చేశామన్నారు. అక్టోబరు 15 నాటికి రెండో దఫా సర్వే చేపడుతున్న గ్రామాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే మున్సిపల్ శాఖ పరిధిలో సర్వే ప్రగతిని కూడా సిఎంకు వివరించారు. 91.93 శాతం ఆస్తుల వెరిఫికేషన్ పూర్తయిందని తెలిపారు. 66 మున్సిపాలిటీల్లో ఓఆర్‌ఐ ప్రక్రియ ముగిసిందని తెలిపారు. ప్రత్యేక బృందాల ఏర్పాటు ద్వారా సర్వే ప్రక్రియను ముమ్మరం చేయాలని సిఎం ఆదేశించారు.

## అదాని కంపెనీల్లో...

# అజ్ఞాత పెట్టుబడులు

### మారిషస్ నుంచి రాబడులు

### డొల్లతనంపై మళ్లీ తీవ్ర అరోపణలు

### ఒసిసిఆర్‌పి రిపోర్ట్

### పడిపోయిన షేర్ల విలువ




న్యూఢిల్లీ : అదాని గ్రూపు కంపెనీల్లోని మోసాల డొల్లతనం మళ్లీ బయటపడింది. అదాని అక్రమాలు, అవకతవకలపై ఇటీవల హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మర్చిపోకముందే మరో అంతర్జాతీయ సంస్థ ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ (ఒసిసిఆర్‌పి) తాజాగా ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. పన్నులు తక్కువగా ఉండే పలు దేశాల్లోని పత్రాలు, అదానీ గ్రూప్ అంతర్గత ఇ-మెయిళ్లను తాము పరిశీలించినట్లు ఒసిసిఆర్‌పి వెల్లడించింది. ఇందులో అదానీ కుటుంబానికి సన్నిహితులైన కొందరు మారిషస్ ఫండ్స్ ద్వారా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపింది. అదాని గ్రూపులోని ప్రమోటర్ కుటుంబంతో భాగస్వామ్యం ఉన్న పలువురు వ్యక్తులు వందల మిలియన్ల డాలర్లు (వేల కోట్ల రూపాయలు) అదానీ గ్రూప్ షేర్లలో పెట్టుబడులు పెడుతున్నారని స్పష్టం చేసింది. కృత్రిమంగా విలువ పెంచుతూ లబ్ధి పొందుతున్నారని ఆరోపించింది. మారిషస్ కేంద్రంగా పనిచేస్తున్న పలు అజ్ఞాత ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ఈ పెట్టుబడులు వస్తున్నాయని వెల్లడించింది. అమెరికా కేంద్రంగా పని చేస్తోన్న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఈ ఏడాది జనవరిలో ఇదే తరహా రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ''అనుమానాస్పద ఇన్వెస్టర్లు అదానీ గ్రూప్ షేర్లను విదేశీ ఫండ్ల ద్వారా క్రయవిక్రయాలు చేస్తున్నట్లు మా పరిశీలనలో గుర్తించాము. నాసర్ అలీ షాబాన్ అహ్లీ, ఛాంగ్ చుంగ్ లింగ్ అనే ఇద్దరు వ్యక్తులు అదానీ కుటుంబంతో దీర్ఘకాలంగా వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నారు.

(మిగతా 5లో..)

# 18 నుంచి ప్రత్యేక పార్లమెంటు భేటీ

### 22 వరకు 5 రోజులపాటు సమావేశాలు



న్యూఢిల్లీ బ్యూరో :కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయని తెలిపింది. ఈ సమావేశాల్లో సత్ఫలితాలిచ్చే చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు గురువారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ ట్వీట్టర్‌లో ప్రకటించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు సెప్టెంబరు 18 నుంచి 22 వరకు జరుగుతాయని తెలిపారు. 17వ లోక్‌సభలో 13వ సెషన్, రాజ్యసభ 261వ సెషన్ జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో ఐదు సిట్టింగ్స్ ఉంటాయన్నారు. ఈ సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నదీ ప్రభుత్వ వర్గాలు వెల్లడించలేదు. ఈ సమావేశాలు నూతన పార్లమెంటు భవనంలో నిర్వహిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశం కూడా కాకపోవచ్చునని తెలుస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయా? అని కొందరు ఆలోచిస్తున్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమి చకచకా పావులు కదుపుతుండటం, జి20 సమావేశాల అనంతరం ఈ ప్రత్యేక సమావేశాలు జరగబోతుండటం ఆసక్తికరంగా మారింది.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. 14 దుకాణాల దగ్ధం



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: శ్రీశైలంలోని లలితాంబికా దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎల్ బ్లాక్ సముదాయంలో 14 దుకాణాలకు మంటలు వ్యాపించాయి. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

**అగ్నిప్రమాదం చాలా బాధాకరమైన విషయం.. బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

శ్రీశైలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణాలు దగ్ధంపై శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న హాయాంలో వ్యాపారస్తుల కోసం తాను ఎంతగానో శ్రమించి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో లలితాంభిక షాపింగ్ కాంప్లెక్స్ ని నిర్మించడం జరిగిందన్నారు.

(మిగతా 5లో..)



# డిజిపి కార్యాలయ అధికారిపై ఎసిబి విచారణ

అమరావతి బ్యూరో :రాష్ట్ర డిజిపి కార్యాలయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిపై డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి విచారణకు ఆదేశించారు. డిజిపి కార్యాలయంలో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముపిరాల బాలసుబ్రమణ్యం అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఆయనను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. బాలసుబ్రమణ్యం తన వద్దకు వచ్చిన ఫైళ్లను క్లియర్ చేసేందుకు అవినీతికి పాల్పడుతున్నట్లు పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అవినీతిపై విచారణ చేయాలని అవినీతి నిరోధకశాఖ అధికారులను డిజిపి ఆదేశించారు. డిజిపి కార్యాలయంలో కూడా అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్న ఘటన వెలుగులోకి రావడం చర్చనీయాంశమైంది.

# విదేశాలకు వెళ్లేందుకు జగన్, విజయసాయికి కోర్టు అనుమతి



అమరావతి: ఫారిన్ టూర్ కు వెళ్లేందుకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డిలకు సీబీఐ కోర్టు అనుమతిని మంజూరు చేసింది. యూకే వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో జగన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం వాదనలు ముగించిన న్యాయస్థానం.. సీఎం విదేశీ పర్యటనకు అనుమతిస్తూ నేడు ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 2 నుంచి 12 రోజులు లండన్ వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతించింది. అలాగే మరోవైపు యూనివర్సిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే, యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై వాదనలు ముగించిన కోర్టు.. ఆయన విదేశాలకు వెళ్లేందుకు అనుమతించింది.


ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual


Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV NEWS IS RIGHT

# ఎమ్మెల్యే అభ్యర్థిగా..ఎంపీ...?



విశాఖపట్టణం, ఆగస్టు 31, :విశాఖపట్నంలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్ని గెలిచి తీరాలని భావిస్తున్న వైసీపీ విశాఖ తూర్పులో ఎంపీ ఎంవివి సత్యానారాయణను బరిలో దింపాలని భావిస్తోంది. వెలగపూడి రామకృష్ణబాబు హ్యాట్రిక్ విజయాలకు బ్రేకులు వేయాలని భావిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖపట్నం తూర్పు సెగ్మెంట్ నుంచి ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ బరిలో దిగుతారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఎంపీ సత్యానారాయణ త్వరలో తూర్పు నియోజకవర్గ బాధ్యతలు చేపడతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విశాఖపట్నం జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలను దక్కించుకోవాలని భావిస్తోన్న వైసీపీ అందుకు అనుగుణంగా అభ్యర్థులను రంగంలోకి దింపుతోంది. విశాఖ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి రామకృష్ణ బాబు వరుసగా హ్యాట్రిక్ విజయాలు సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో వెలగపూడిని ఓడించడానికి వైసీపీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.దీంతో ఈసారి ఎలాగైనా వైసీపీ జెండా ఎగురవేయాలని భావిస్తున్న వైసీపీ.. వెలగపూడిపై అదే సామాజిక వర్గానికి చెందిన ఎంవివిని పోటీకి నిలపనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీవీ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగేందుకు అధిష్ఠానం పచ్చజెండా ఊపింది ఎంపీ సత్యనారాయణ.. స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ జి.వెంకటేశ్వరరావు(జీవీ)తో కలిసి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం అక్కరమాని విజయనిర్మల తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చూస్తున్నారు. విశాఖ ఎంపీగా ప్రస్తుత ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పోటీచేసే అవకాశాలున్నట్లు చెబుతున్నారువిశాఖ తూర్పు టికెట్టు కోసం వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మధ్య గత కొంతకాలంగా పోటీ ఉంది. గత ఎన్నికల్లో అక్కరమాని విజయ నిర్మల పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వంశీకృష్ణ వైకాపా తరపున పోటీచేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తోంది.విశాఖ 'తూర్పు'లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయనపై అదే సామాజికవర్గానికి చెందిన బలమైన అభ్యర్థిని పోటీలో నిలపాలని భావించిన వైసీపీ చివరకు ఎంవీవీ పేరు ఖరారు చేసినట్లు చెబుతున్నారు. యాదవ సామాజికవర్గానికి చెందిన గొలగాని, అక్కరమాని, వంశీకృష్ణలు గతంలో సీఎంను కలిశారు. ముగ్గురిలో ఎవరికి టికెట్టు ఇచ్చినా కలిసి పనిచేస్తామని చెప్పారు.గతంలో చేసిన ప్రయోగాలు విఫలమైన నేపథ్యంలో వారి స్థానంలో ఎంవివిని అభ్యర్థిగా ఖరారు చేయాలని జగన్ నిర్ణయించారు. టికెట్టు ఆశించిన వారు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆదేశించారు.

# దొర... ఇక సాలు దొరా..

## రాజన్నదొరకి నెగిటివ్ రిపోర్ట్

విజయనగరం, ఆగస్టు 31, : ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఐదుగురు డిప్యూటీ సీఎంలు ఉన్నారు. వారిలో ఒకరు సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర. ఉమ్మడి విజయనగరం జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేతల్లో ఆయన ఒకరు. నాలుగు సార్లు గెలిచారు. కానీ ఆయనకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ భరోసా లేకుండా పోయింది. ఆయన నియోజకవర్గంలోనే గిరిజన వర్సిటీకి శంకుస్థారన చేసిన సీఎం జగన్... మరోసారి రాజన్నదొరను ఆదరించాలని అక్కడి ప్రజలకు పిలుపునివ్వలేదు. దీంతో వైసీపీలో చర్చ ప్రారంభమయింది. 2019లో పాదయాత్రలో భాగంగా సాలూరు వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగసభలో రాజన్నదొర పై ప్రశంసల వర్షం కురిపించారు. గిరిజనుడైన రాజన్నదొర నీతిమంతుడని, రూ. 30 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చినా పార్టీ ఫిరాయించలేదని కితాబిచ్చారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి ఆయనేనని కూడా అప్పుడే ప్రకటించారు. అయితే మళ్లీ ఎన్నికల సీజన్ వచ్చే సరికి పెట్టిన బహిరంగసభలో మాత్రం రాజన్నదొర గురించి కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క వరం కూడా ప్రకటించలేదు. సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన సమయంలో డిప్యూటీ సిఎం రాజన్నదొర పక్కనే నిలబడ్డారు. అయినా పట్టించుకోలేదు. 2024లో జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మళ్లీ రాజన్నదొరని ఆశీర్వదించాలని చెప్పకపోవడంతో టిక్కెట్ లేదని వైసీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నారు. ఇటీవల కాలంలో కురుపాం నియోజకవర్గంలో సిఎం జగన్ పర్యటించారు. అక్కడ నిర్వహించిన సభలో సిఎం జగన్ మాజీ మంత్రి పుష్పశ్రీవాణి గురించి ప్రస్తావిస్తూ ...నున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పుష్పశ్రీవాణిని మళ్లీ గెలిపించాలని కోరారు. కానీ సాలూరు నియోజకవర్గ పరిధిలో జరిగిన గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపన సభలో మాత్రం రాజన్నదొర ఊసెత్తని పరిస్థితి కనిపించింది. అధికారపార్టీలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో రానున్న ఎన్నికలు సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టవచ్చునని పలువురు భావిస్తున్నారు.వైసిపి అధిష్టానం పోటీచేసే అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుపై రహస్యంగా సర్వేలు నిర్వహిస్తోంది. ఐ ప్యాక్ సిబ్బంది నియోజకవర్గాల పరిస్థితుల్ని అధ్యయనం చేస్తున్నారు. నియోజకవర్గ పార్టీపై నియంత్రణ లేకపోవడం, మండలాలు, పట్టణంలో నాయకుల మధ్య నెలకొన్న గ్రూపు రాజకీయాలను చక్కదిద్దడంలో వైఫల్యం, డిప్యూటీ సిఎం, మంత్రి హోదాలో జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే రీతిలో వ్యవహరించకపోవడం వంటివి ఆయనకు మైనస్ అవుతున్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోయినా ఎంపీ టిక్కెట్ ఇస్తారని రాజన్న దొర అనుకుంటున్నరు. అందుకే ఆయన కూడా హైకమాండ్ పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయడం లేదని చెబుతున్నారు.

# చంద్రగిరిలో టిడిపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 31, (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలం, చంద్రగిరి టౌన్ కొత్తపేటలోని ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని గురువారం నిర్వహించారు. చిత్తూరు టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివర్తినాని గారు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. టిడిపి గెలిపే లక్ష్యంగా తామంతా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## రైతులకు చేయూతనందించేందుకే, తక్కువధరకే ఎరువులు.- వ్యవసాయ సలహా మండ లి చైర్మన్ కావూరి రమణారెడ్డి

**రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే కరణం బలరాం, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ ల కృషి ప్రశంసనీయం**



చీరాల,ఆగష్టు 31,ప్రజాపాలన : పేద, మధ్యతరగతి రైతులకు చేయూతను అందించేందుకే, తక్కువ దొరికే నాణ్యమైన ఎరు వులను ప్రభు త్వం అందజేస్తుందని, వ్యవసాయ సలహా మండ లి(ఆర్ బి కె)చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం గవిని వారి పాలెం పం చాయతీ లోని, ఆర్ బి కే సెంటర్లో నిల్వ చేసి ఉన్న, ఎరువులను చైర్మన్ రమణా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడు తూ, రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభు త్వ లక్ష్యమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, రైతాం గానికి అందజేస్తున్న చేయూత అమోఘం అన్నారు. ఆయా గ్రామాలలోని ఆర్ బి కే సెంటర్లలోనే, తక్కువ ధరకే నాణ్యమైన ఎరువులు అందిం చేలా, తద్వారా రైతులకు రవా ణా ఖర్చులు కూడా మిగిలేలా, చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్బికే సెంటర్ల లో అందుబాటులో ఉన్న డి ఎ పి 50 కిలోల బస్తా ధర 1350 రూపాయలు, 20-20-0-13 బస్తా ధర 1108 రూపాయల ని, ఆర్ బి కె లలో అందజే స్తున్న ఇతర ఆయా ఎరువుల వివరాలను, వాటి ధరలను వివరించారు. రైతులందరూ ఈ సదవకాశాన్ని, ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు. వ్యవసాయ సలహా మండలి ఆర్బికే చైర్మన్ కావూరి రమణా రెడ్డితో పాటు, ఆర్బికె అధికారిణి ఆదర్శ, రైతు లు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలన స్వర్ణ యుగం: వైసిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల,ఆగష్టు 31, ప్రజాపాలన : వైసీపీ పాలన స్వర్ణ యుగం అని, వైసిపి పాలన పట్ల సర్వత్రా ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని, మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావడం, ఖాయమన్న ఆత్మవిశ్వాసాన్ని వైసిపి చీరాల ఇన్చా ర్జి కరణం వెంకటేష్ వ్యక్తం చేశారు. వైఎ స్సార్ సిపి చీరాల నియోజక వర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో, చీరాల మండలం సాల్మన్ సెంటర్ సచివాలయ పరిధిలో జరిగిన, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి, ప్రజల నుండి, విశేష స్పందన లభించింది. ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ సంక్షేమపథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ, వారి సమస్యలను ఇంచార్జి వెంకటేష్ అడిగి తెలుసుకున్నారు. తొలు త వైసిపి ఇన్చార్జి వెంకటేష్ కు స్థానిక నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఎంపీటీసీ గోలినాగరాజు, మాజీ సర్పంచ్ ఎం.పద్మ, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రం బుజ్జి, దివి జయరావు, ఆసాది అంకాళ రెడ్డి, పృధ్వీ ధనుంజయ, చిన్ని లీలాధర్, కాకరపర్తి వెంకట సుబ్బారావు, తులాబందు సురేష్, చారుగుళ్ళ ప్రసాద్, దేవేంద్ర, కోటి రవి, చీమకుర్తి బాలకృష్ణ, చిలుకోటి శ్రీను, మామిడాల సుబ్బారావు, మల్లెల లలిత రాజశేఖర్, కళ్యాణం విజయ్ ప్రకాష్, కోడూరి ప్రసాద్ రెడ్డి, షేక్ సుభానీ, వాసిమల్ల వాసు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సార థులు, డి ఆర్ డి ఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాడులతో ప్రతిపక్షాలను అడ్డుకోలేరు

లక్షెట్టిపేట్ : ఆగస్ట 31 : బీ ఆర్ ఎస్ నాయకులు దాడులతో ప్రతిపక్షాలను అడ్డుకోలేరని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఐ బీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఆరీఫ్ మాట్లాడుతూ.... లక్షెట్టిపేట్ ను కొందరు బీ ఆర్ ఎస్ నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన నిలబడి అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన తమ యూత్ నాయకులు చిన్న వెంకటేష్, గుత్తికొండ శ్రీధర్ లపై దాడి చేసిన పోడేటి శ్రీనివాస్ గౌడ్ కు తగిన బుద్ధి చెబుతామన్నారు. అభివృద్ధి పనుల పేరుతో అక్రమ మైనింగ్ కు పాల్పడుతూ దాడులు చేస్తున్న వారిని కాంగ్రెస్ పార్టీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అంతకుముందు కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం మాట్లాడుతూ.... పోలీసులు, రెవెన్యూ అధికారుల అలసత్వం వలననే తమ పార్టీ నాయకులపై దాడులు జరుగుతున్నట్లు ఆరోపించారు. అధికారులు సక్రమంగా తమ విధులు నిర్వహిస్తే శాంతి భద్రతలు అదుపులో వుంటాయని వివరించారు.అందరి జాతకాలు తమకు తెలుసని, సహనం నశిస్తే తీవ్ర పరిణామాలు వుంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కాంగ్రెస్ పార్టీ చేయబట్టే లక్షెట్టిపేట్ కు ఆ 30 పడకల ఆసుపత్రి అయినా వచ్చిందంటూ బీ ఆర్ ఎస్ ను ఏద్దేవా చేశారు. నిజమైన అభివృద్ధి చేసినట్లయితే 100 పడకల ఆసుపత్రి ఎందుకు రాలేదని ప్రశ్నించారు? అంతకుముందు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్ మాట్లాడుతూ...అక్రమ మొరం తవ్వకాలను అడ్డుకున్నందుకు అన్యాయంగా ప్రభుత్వ అధికారుల సమక్షంలో తమపై దాడి చేసినట్లు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్ మాట్లాడుతూ.... తనను కులం పేరుతో దూషించిన పోడేటి శ్రీనివాస్ అతని అనుచరులపై ఫిర్యాదు చేసి రెండు రోజులు గడిచిన ఇప్పటి వరకు పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, నాయకులు నలిమేల రాజు,రాందేని వెంకటేష్,అంకతి శ్రీనివాస్, నవాబ్ ఖాన్,బాణాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులుగా అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానం




నూజివీడు, ఆగస్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో గల శ్రీ మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అతిథి అధ్యాపకుల నియామకము కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు. కళాశాలలో ఆయన గురువారం మాట్లాడుతూ వృక్షశాస్త్రం, కంప్యూటర్ సైన్స్(సి ఎస్ ఈ), సివిల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ(సి ఈ టి) విభాగాలలో కనీసం 50% మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు సెప్టెంబర్ 5వ తేదీ లోగా సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాల పని దినాలలో సంప్రదించాలని సూచించారు.

## లోకేష్ పాదయాత్ర 200 రోజుల సంబరాలు



నూజివీడు,ఆగస్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 200 రోజులకు చేరిన సందర్భంగా తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేశారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో ప్రధాన రహదారిపై అభిమానుల కేరింతల నడుమ కేక్ కట్ చేసి స్లొగన్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగు రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ నేతలు ఎన్ని గోబెల్ ప్రచారాలు చేసినా ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. పాదయాత్ర ద్వారా పరిణితి చెందిన నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ఎంతో గొప్ప మేధావిగా నారా లోకేష్ పాదయాత్ర ద్వారా ప్రపంచానికి పరిచయం అవ్వడం ఖాయమన్నారు. పప్పు... పప్పు అని ప్రచారం చేస్తున్న వారికి పాదయాత్ర ద్వారా ఓ గొప్ప మేధావి గా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కనిపించబోతున్నట్లు వివరించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అనివార్యంగా మోరంపూడి పేర్కొన్నారు. ఇవ్వ నాయకత్వాన్ని ఏకతాటిపైకి తీసుకురాగలిగిన సత్తా లోకేష్ కు ఉన్నదన్నారు. సింగల్ టైం సీఎంగా జగన్ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ గాడిలో పెట్టగలిగిన ఏకైక నేతగా ప్రపంచ ఖ్యాతి పొందిన చంద్రబాబు వలన మాత్రమే సాధ్యమవుతుందన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో ఆకతాయిల ఆగడాలు,



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 31, (ప్రజాపాలన న్యూస్): పాకాల చుట్టుపక్కల మండలాల నుండి ఎంతో వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు పాకాల ఆర్టిసి బస్టాండ్ నందు బస్సుదిగి ప్రయాణంచేస్తూ ఉంటారు. ప్రతిరోజు ఎంతోమంది విద్యార్థులు పాకాలకు వచ్చి పాకాల, పాకాల చుట్టుపక్కల ఉన్నటువంటి పాఠశాలల్లో మరియు కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నారు. అలాంటి ఆర్టీసీ బస్టాండ్ నందు ఈ మధ్యకాలంలో ఆకతాయిల బెడద ఎక్కువయిందని కాలేజీ వదిలే టయానికి ఆకుతాయలు అంగడిలో, ఏజెన్సీలలో మరియు ఆటోరిక్షా తోలుకుంటు, కోంపకూడా సక్రమంగా ఉండదు అప్పు చేసి 20 రూపాయలు డైరీమిల్క్ చాక్లెట్లతో కాలేజీ చదువుతున్న విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూన్నారని. వీళ్ళ మాయలో పడి ఎంతమంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని. విద్యార్థులు మోసపోయేదానికి ఎక్కువ అవకాశాలు ఉన్నా ఆర్టీసీ బస్టాండ్ లో పోలీసులు నిత్యం గస్తీ నిర్వహించి ఎవరైతే బస్సు ఎక్కుతారో వాళ్ళే ఆర్టీసీ బస్టాండ్ కి వచ్చే విధంగా మిగిలిన వాళ్ళు రాకుండా, అలాంటి వచ్చేవాళ్ళ పైన కేసులు నమోదు చేసి వాళ్ళ తల్లిదండ్రులు పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించాలని, విద్యార్థులు ఇలాంటి వాళ్ల మాయలో పడకుండా ఉండేలా చేయాలని, అదే కాకుండా రాత్రి వేళల్లో మందుబాబులు ఎక్కువగా బస్టాండ్ సమీప ప్రాంతాలలో మద్యం సేవించడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని. దీనిపై స్థానిక పోలీసులు స్పందించి ఆకతాయిలకు మరియు తాగుబోతులకి కౌన్సిలింగ్ ఇచ్చి కఠినంగా నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు, విద్యార్థులు వేడుకుంటున్నారు.

## యువగళంకు సంఘీభావంగా పాదయాత్ర



మొగల్తూరు, ఆగస్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నారా లోకేష్ కు సంఘీభావం తెలుపుతూ గురువారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మొగల్తూరు మండలం కొత్తాట గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ముత్యాలపల్లి గ్రామంలోని శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం వరకు నాలుగు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలలో విశేషమైన స్పందన లభిస్తుందని పాదయాత్రకు అడుగడుగునా లభిస్తున్న ప్రజాదరణ చూసి వైసిపి నేతల వెన్నులో వణుకు పుడుతోందని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న తెలంగాణ మంత్రి...




అవనిగడ్డ ఆగస్టు 31 ప్రజాపాలన :మోపిదేవిలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నతెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన అధికారులు.నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు తీర్చుకున్న తెలంగాణ మంత్రి. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ఈఓ నల్లం సూర్య చక్రధరరావు.

## శ్రీ వీరాంజనేయ షిరిడి సాయిబాబా దేవస్థానం నూతన అధ్యక్షునిగా సన్నిధి



కారంపూడి.. అగస్ట్31...ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని అంకాలమ్మ గుడి సెంటర్లో శ్రీ వీరాంజనేయ షిరిడి సాయిబాబా దేవస్థానం నూతన కమిటీ గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా సన్నిధి లక్ష్మి వెంకట జగన్ మోహన్ రావు ను ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా ఆతుకూరి సురేష్, ఆతుకూరి సాంబశివరావు, కోశాధికారిగా ఆతుకూరి కృష్ణారావు, పోలూరు శ్రీనివాసరావు, గొడవర్తి శివరామకృష్ణ, వెంపటి రామాంజనేయులు, గోపవరపు చెన్నకేశవరావు, ఆతుకూరి హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా తగిరిస రఘుబాబు, పోలూరు మహేశ్వరరావు లు ఎన్నికయ్యారు అనంతరం ఎన్నికైన వారికి దృశ్యాలువాతో సన్మానించారు ఈ సమావేశంలో ఆలయ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి దేవస్థానానికి గేటు వితరణ



చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం (ప్రజా పాలన): కార్వేటినగరం మండలం ఆర్ కే వి బి పేట గ్రామానికి చెందిన నెలవాయి వెంకట్ రెడ్డి సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానానికి గేటు వితరణ చేశారు ఆలయ కమిటీ చైర్మన్ కేశవరెడ్డి స్వీకరించారు గేట్ వితరణ చేసిన దాత నెల వాయి వెంకట్ రెడ్డికి ఆలయం మర్యాదలతో పూలమాలలు వేసి దుశ్శాలవలతో సత్కరించారు.

## స్కిల్ డెవలప్మెంట్ జాబ్ మేళా లో 47 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట .ఆగస్టు 31 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది.పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ, గురువారం అనగా 31-08-2023 న ఏపిఎస్ఎసిసి స్కిల్ హబ్, రసూల్ పేట, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా నందు మిని జాబ్ మేళా ను నిర్వించడం జరిగింది. ఈ మిని జాబ్ మేళా కు 5 కంపెనీలు హాజరు కాగా 86 మంది హాజరు అయ్యారు అందులో 47 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని తెలియజేసినారు.ఈ మిని జాబ్ మేళాకు ముఖ్య అతిథి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్, బి.వి. కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళ ను పిడుగురాళ్లలో నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలియజేశారు మరియు నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందలు తెలుపుతు మరియు వారిని మరెన్ని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమము కంపెనీ హెడ్ఆర్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిభంది ప్లేసెమెంట్ ఎగ్జిక్యూటివ్ యం. రవీంద్ర నాయక్, పిడుగురాళ్ల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల విముక్తి పాత్రధాతలు జ్యోతిరావు పూలే అంబేద్కర్



బద్వేల్ : సంచార జాతుల విముక్తి కోసం శ్రమించిన మహనీయులలో జ్యోతిరావు పూలే అంబేద్కర్ లని రాష్ట్ర బీసీ చైతన్య సమితి అధ్యక్షులు బీసీ రమణ పేర్కొన్నారు .గురువారం నాడు బద్వేల్ పట్టణంలోని బిసి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వంలో సంచార జాతుల వారికి స్వేచ్ఛ లేకుండా పోయిందని దుర్భర జీవితం గడిపే వారిని ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులకు కూకట్పల్లి మురళి, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్ల వాటి పిచ్చయ్య బీసీ నాయకులు కత్తి బ్రహ్మయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని సాత్వికను సత్కరించిన ఫినిక్స్ గ్రీన్‌వ్యాలి ప్రతినిధులు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి:- స్పోర్ట్స్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించి కాటూరి మెడికల్ కాలేజ్‌లో విద్యనభ్యసిస్తున్న వైద్య విద్యార్థిని నెప్పల్లి సాత్వికను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ రెడ్‌శాండిల్ ఫామ్‌ల్యాండ్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాగభాస్కరరావు మానికొండ అన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా లబ్బీపేటలోని ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ కార్యాలయంలో బుధవారం ఉదయం నెప్పల్లి సాత్వికను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాత్వికను ప్రోత్సహిస్తూ ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ సంస్థ తరపున రూ.5వేలు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా నాగభాస్కరావు మానికొండ మాట్లాడుతూ తనకు పెద్దగా చదువు లేకపోయినా విద్యార్థులను ప్రోత్సహించడం తనకు ఎంతో ఇష్టమన్నారు. సాత్విక 7వ సంవత్సరం నుంచి విద్యతో పాటు చెస్ క్రీడలో రాణిస్తూ 15వ ఏటలోనే జాతీయ స్థాయిలో ఆడడం ద్వారా ప్రతిభ కనబరచడంతో పాటు భారతదేశానికి, రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావడం అభినందనీయం అన్నారు. తద్వారా సాత్విక ఎంబీబీఎస్ కోటాలోని 16 సీట్లలో ఒక సీటును కేవలం తన ప్రతిభతో కైవసం చేసుకోవడం యువతకు ఆదర్శం అన్నారు. యువత నేడు సెల్‌ఫోన్లు, గేమ్స్‌కు పరిమితం కాకుండా ఎన్నో రకాల క్రీడా రంగాల్లో రాణించడం ద్వారా ఉపాధి అవకాశాలు సాధించే దిశగా కృషి చేయాలని నేటి యువతకు సూచించారు. కార్యక్రమంలో సాత్విక తల్లిదండ్రులు వరప్రసాద్, లక్ష్మీ, పలువురు కుటుంబ సభ్యులు, ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ మార్కెటింగ్ సభ్యులు యు.సలోమాన్, డి.నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, టి.పవన్‌కుమార్, రాము, బోసు తదితరులు పాల్గొన్నారు.

### మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావును కలిసిన సమాచార హక్కు చట్టం కమీషనర్ ప్రత్తిపాటి శామ్యూల్ జొనార్థన్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు. 31: రాష్ట్ర సమాచార కమీషనర్(సమాచార హక్కు చట్టం) ప్రత్తిపాటి శామ్యూల్ జొనార్థన్ గురువారం సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయం లో చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో ఆయన గుంటూరు నగరం పై రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్' ను చైర్మన్ కు అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంటూరు నగర సాంస్కృతిక, చారిత్రిక, రాజకీయ అంశాలను చక్కని ఫొటోలతో తమ అభిరుచి మేరకు 'కాఫీ టేబుల్ బుక్' ను రూపొందించామని అన్నారు. దీనితో పాటు, కోవిడ్ విపత్కర కాలంలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన వైద్య సేవలు ప్రస్తుతిస్తూ "గుంటూరు ఫైట్స్ కోవిడ్" అనే పుస్తకాన్ని ప్రచురించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా తాము పాత్రికేయ వృత్తిలో వున్నప్పుడు తమతో పనిచేసిన జర్నలిస్టులను వారిరువురూ గుర్తు చేసుకున్నారు. ఆయా జర్నలిస్టులంతా ప్రస్తుతం రిటైర్ అయి విశ్రాంత జీవనం గడుపుతున్నారని సమాచార కమీషనర్ చైర్మన్ దృష్టికి తెచ్చారు. విశ్రాంత జర్నలిస్టుల అనుభవాలు- అనుభూతులు పై "జ్ఞాపకాలు" పేరిట సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఒక పుస్తకాన్ని ప్రచురించే అంశం తమ పరిశీలనలో ఉందని కొమ్మినేని సమాచార కమిషనర్ దృష్టికి తెచ్చారు. పత్రికారంగంలో పనిచేసి హైదరాబాద్ లోను ఇతర ప్రాంతాల్లోను స్థిరపడిన సీనియర్ జర్నలిస్టుల సమాచార సేకరించడం జరుగుతుందని చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా సమాచార కమీషనర్ను శాలువాతో చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్, అక్కౌంట్స్ అధికారి ఎం.ఎస్. ఎన్. మూర్తి, చైర్మన్ ఓ.ఎస్.డి. శ్రీనివాస జీవన్ పాల్గొన్నారు.

## లోకేష్ కు రాఖీ కట్టిన డాక్టర్ రాజ్యలక్ష్మి




నరసాపురం, ఆగస్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి) :అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రత్యేకగా నిలిచే.రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ కు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి రాఖీ కట్టారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పాదయాత్రలో పాల్గొంటున్న నారా లోకేష్ ను గురువారం జంగారెడ్డిగూడెంలోని దండమూడి కళ్యాణ మండపంలో కలిసిన పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి లోకేష్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ చీరతో పాటు పసుపు, కుంకుమలను డాక్టర్ రాజలక్ష్మికి బహుమానంగా అందజేశారు.

## మూడవ రోజు డాక్యుమెంట్ రైటర్ల సమ్మె ఇంకా దొరకని పరిష్కారం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఆగస్ట్ 31: విశాఖపట్టణం జిల్లా ఆనందపురం మండలంలో మూడో రోజులో భాగంగా గురువారం డాక్యుమెంట్ రైటర్లు సమ్మెను కొనసాగిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం దస్తావేజులు తయారీలో నూతన విధానం ప్రైమ్ 2 ద్వారా డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని , రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే ప్రైమ్ 2 విధానాన్ని ఉపసంహరించుకోవాలని డాక్యుమెంట్ రైటర్ల జీవితాలతో ఆటలాడుకోవద్దని మండల డాక్యుమెంట్ రైటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏనుగులు సత్యారావు పేర్కొన్నారురాష్ట్ర వ్యాప్తంగా 3వ రోజు నిర్వహించిన డాక్యుమెంట్ రైటర్ల పెండవును కార్యక్రమం ఆనందపు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం తెలియజేశారు దస్తా లేఖరులు పనులు నిర్వహించి జీవనోపాధి పొందుతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రైమ్ 2 విధానం ద్వారా బస్తా లేఖర్ల జీవనోపాధికి గండిపడుతుందన్నారుఅంతేకాకుండా దస్తావేజులు డిజిటల్ ద్వారా కొన్ని సమస్యలు తలెత్తాయని కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన ఆస్తులకు సరైన రక్షణ లేకుండా పోతుందన్నారుప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేని, ప్రజలకు నష్టం కలిగే విధంగా లోపభూయిష్టంగా ఉన్న, లీగల్ కాంప్లికేషన్స్ తలెత్తే అవకావం ఉందన్నారు. ఒరిజినల్ దస్తావేజులు లేకుండా కేవలం డిజిటల్ దస్తావేజు డౌన్లోడ్ చేసుకుని అదే ఒరిజినల్ దస్తావేజుగా చలామణి అయ్యేటట్లుగా నూతనంగా అమలు చేయుటకు ప్రభుత్వం వారు నిర్ణయించిన ప్రైమ్-2 విధానం వల్ల తలెత్తే ఇచ్చిందులను ప్రజలు దృష్టికి తీసుకువెళ్ళే ఉద్దేశ్యంతో ఆగష్ట్ 30 31 (బుధవారం గురువారం) తేదీలలో రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం వారి సూచన మేరకు దస్తావేజు లేఖర్లు చేస్తున్న పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏనుగులు సత్యారావు, మరి పిల్లి ప్రసాద్ రావు ,వేణుగోపాలరావు, గణేష్, పార్థసారథి, చిన్న గణేష్, నవీన్ కుమార్, రామకృష్ణ ,చిన్నారావు, పాత్రుడు,మూర్తి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 01, సెప్టెంబరు 2023**

## మళ్లీ మళ్లీ వాళ్లేనా? మార్చిచూద్దాం!!

నూటికి ఎనభైమంది భారతీయులు నరేంద్రమోదీ మీద మంచి అభిప్రాయం కలిగి ఉన్నారని 'ప్యూ రీసర్చ్ సెంటర్' చేసిన సర్వేలో తేలింది. ఇంకో పదిరోజుల్లో జీ20 శిఖరాగ్ర సమావేశాలు జరుగుతుండగా, ఈ సత్యం బయటపడడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా భారత్ అంటే నూటికి నలభై ఆరుమందికి సదభిప్రాయం ఉన్నదని కూడా 'ప్యూ' కనుగొన్నది. ఇటువంటి సర్వేలు ఏవో శాస్త్ర ప్రమాణాల ప్రకారమే చేస్తారు కానీ, ప్రపంచంలోని 24 దేశాల్లో మాత్రమే, సుమారు 31 వేల మంది వయోజనుల నుంచి మాత్రమే అభిప్రాయాలు తీసుకున్నారు, అది కూడా ఐదారునెలల కిందట! భారత్‌లోని 2600 మంది కూడా అందులో ఉన్నారని తెలుసుకోవడం అవసరం. 'ప్యూ' ప్రకారం, ఈ అభిప్రాయదాతలందరూ వివిధ దేశాల్లోని మొత్తం జనాభాకు ప్రతినిధులే అయి ఉంటారు. సమస్య ఎక్కడంటే, భారత్‌లో నిజంగా నూటికి 80 మంది మద్దతుదారులైనప్పటికీ, వారు ఆయనను గెలిపించే ఓటర్లు కాలేరు. దేశంలో నేరుగా దేశాధినేతను ఎన్నుకునే వ్యవస్థ లేదు కాబట్టి, ఓటర్లు తమ నియోజకవర్గ పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను మాత్రమే ఎన్నుకోగలరు. ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ సమీకరణాలపై పైచేయి కాగలిగిన జాతీయ ప్రభావాలు అసాధ్యమేమీ కావు కానీ, ప్రస్తుతం దేశంలో వాటికి పెద్దగా ఆస్కారం లేదు. మోదీ ఎన్నికల ప్రచారాంశాలలో 'బయట పల్లకి మోత' ఒక ముఖ్యమైన అంశం కాబట్టి, సమయోచితంగా ఈ సర్వే విడుదల అయివుంటుంది. మన అంతర్జాతీయ ఖ్యాతిలో కూడా గమనింపు చేయదగ్గ విశేషాలున్నాయి. అందులో ఒకటి, భారత్‌ను ఇష్టపడే ప్రజలు నూటికి 70 శాతం ఉన్న దేశం, ఇజ్రాయిల్! పదవీకాలాల మధ్యలో అభిప్రాయసేకరణలు, రేటింగులు ఇవ్వడం పశ్చిమదేశాలలో ఎక్కువ జరిగేవి. ఇప్పుడు మనదేశంలోనూ మొదలయ్యాయి. సామాజిక మాధ్యమాలు వచ్చాక, రాజకీయ పోరాటాలు ఎన్నికల సమయంలో మాత్రమే కాక, నిరంతరం సాగుతున్నాయి. ఒకరి మీద ఒకరు పై చేయి కావాలనే ఆత్రుతలో దృశ్యమాధ్యమాలలో, సోషల్ మీడియాలో గొంతులు, కలాలు రెచ్చిపోతున్నాయి. తెలంగాణతో సహా అయిదు అసెంబ్లీలకు విధిగా జరగవలసిన ఎన్నికలు మాత్రమే కాక, సాధారణ ఎన్నికలు, వాటితో జరగాల్సిన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా ఈ డిసెంబర్‌లోనే నిర్వహిస్తారని ఊహాగానాలు బలపడుతున్న సమయంలో రాజకీయ వాతావరణాన్ని అనుక్షణం కొత్తగా అంచనా వేయవలసి వస్తుంది. మోదీ, ఆయన పార్టీ దేశం మొత్తం మీద, అనేక రాష్ట్రాల్లో కూడా ఇప్పటికి పై చేయిగా కనిపిస్తున్న మాట నిజం. అయితే, రాజకీయ పరిణామాల స్థితితో పాటు, గతిని కూడా అర్థం చేసుకుని మాత్రమే, రేపటి గురించి మాట్లాడగలం. మూడోసారి కూడా తాను ప్రధాని అవుతానని మోదీ ఏ మొహమాటం లేకుండా చెబుతున్నారు. మూడోసారి గెలిచి తీరతామని కెసిఆర్ అంటున్నారు. రెండోసారి కూడా గెలవకపోతానా అని జగన్ ధీమా ప్రదర్శిస్తున్నారు. మరి ఇటువంటి సందర్భాలలో ప్రజలు ఎట్లా ఆలోచిస్తారు? అభిప్రాయ సేకరణ కోసం మీడియావారో, సర్వే సంస్థల వారో వచ్చినప్పుడు చెప్పినవి పోలింగ్ రోజు దాకా స్థిరంగా కొనసాగుతాయా? పార్టీ అధికారిక జాబితాలో ప్రకటించిన పేర్లే బిఫారమ్ లిస్టులో ఉంటాయో లేదో అనుమానంగా ఉంటే, ఓటర్లు మాత్రం ఒకే మాట మీద ఉంటారా? ఉండనక్కరలేదు, నిర్ణయం తీసుకోవడానికి తమను సన్నద్ధం చేసుకుంటూ ఉండాలి, తగిన సమాచారంతో, విచక్షణతో! ప్రజాస్వామ్యం సారాంశం అంతా ఎన్నికల ప్రక్రియ మాత్రమే కావడం విషాదం. ప్రజాస్వామ్యం అన్నది సమాజం సకలరంగాల నిర్వహణలో, మానవ చర్యల్లో, అభివృద్ధిలో, విలువల్లో ఉండాలి. పోలింగ్ బూతులో రహస్యంగా మీట నొక్కిన ఓటరు అప్పటి తన రాజకీయ అభిమతాన్నే కాదు, అనంతరం అయిదేళ్ల కాలం దాకా తన తరఫున సర్వాధికారాలనీ కట్టబెడుతున్నాడు. ఓటు వేయడం ద్వారా తామేమి చేస్తున్నారో, ఏమి పొందబోతున్నారో, ఏమి కోల్పోబోతున్నారో, ఓటు పొందిన వ్యక్తికి కలిగే లాభమేమిటో తెలుసుకోకుండానే అత్యధికులు ఓటు వేస్తున్నారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యదేశాలలో కూడా పరిస్థితి ఏమీ భిన్నంగా లేదు. భావోద్వేగాల ఆధారంగా కొందరు, నిర్లిప్తతతో కొందరు, అజ్ఞానంతో మరి కొందరు తప్పుడు ఎంపికలే చేసుకుంటున్నారు. పదేళ్ల కిందట ఇదే 'ప్యూ' చేసిన ఒక సర్వేలో 57 దేశాల్లో 92 శాతం మంది అభిప్రాయదాతలు ప్రజాస్వామ్యమే ఉత్తమవ్యవస్థ అని గట్టిగా చెప్పారు. అదే సమయంలో ఆయా దేశాలలో జరిగిన వేరే అధ్యయనాలలో చట్టాలు, నియమాలు, ప్రజాస్వామ్యం వంటివి పట్టించుకోకుండా కఠినంగా వ్యవహరించే నాయకుడు కావాలని అధికులు అభిప్రాయపడ్డారు. ఆ రెండు ఆకాంక్షల మధ్య వైరుధ్యం ఉన్నదని కూడా ఆ ప్రజాస్వామ్యవాదులకు తెలియదు. కేవలం ఎన్నికలు ఒక్కటే ప్రజాస్వామ్యానికి పూచీ పడలేవని చెబుతూ, తత్వవేత్త రూసో ఏమన్నాడంటే, "ఇంగ్లండు ప్రజలు తాము స్వేచ్ఛగా ఉన్నామని భ్రమపడుతూ ఉంటారు, అది కూడా పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సమయంలో మాత్రమే. ఒకసారి ఎన్నికలైపోయి, కొత్త పార్లమెంటు ఎన్నిక కాగానే, వాళ్లు తిరిగి సంకెళ్లలో మిగిలిపోతారు." మన పరిస్థితి కూడా దాదాపు అంతే, ఎన్నికల సమయంలో మాత్రమే ఓటర్ల దగ్గరికి పార్టీలు, అభ్యర్థులు వస్తారు. కాబోయే ఏలికలకు కావలసినదేదో తన దగ్గర ఉన్నదని ఓటరు మురిసిపోయేది కూడా అప్పుడే. అంతకుమించి, గెలిచిన ప్రజాప్రతినిధులతో ఓటరుకు సంబంధం ఏమీ లేదు. పదవీకాలం పూర్తి అయ్యేదాకా ఆగకుండా, మధ్యలో కూడా 'రీకాల్' చేసే సదుపాయం ఉండాలని ఒకప్పుడు మేధావులు మాట్లాడుతూ ఉండేవారు. మధ్యలో వెనక్కి రప్పించడం కాదు కదా, జీవితకాలాల పాటు పాలకులు తిష్ఠ వేసే కాలం వచ్చింది ఇప్పుడు! ఎన్నికలు ఎంత డబ్బుతో ముడిపడి ఉంటాయో, ఓటు వేసే నిర్ణయం ఎంతగా కుల, మత, కుటుంబ పెత్తనాల మీద ఆధారపడి ఉంటుందో తెలిసి కూడా, స్వతంత్రంగా ఓటు వేయాలని ఆశించగలమా? సార్వజనీన ఓటింగ్ అన్నది సాముదాయిక నిర్ణయాలను ప్రతిఫలించే వ్యక్తిగత ఎంపిక. రాజకీయ చైతన్యం పెరిగే కొద్దీ, వ్యక్తిగతమైన, కమ్యూనిటీపరమైన ప్రయోజనాలను విస్తృత రాజకీయ వాతావరణంతో కలిపి ఆలోచించగలగడం అలవడితే, అమాయకపు ఓటర్లే ప్రభావశాలురు అవుతారు. రాజ్యాంగ విలువలను, ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని నిబద్ధతతో విశ్వసించేవారు స్వేచ్ఛాయుత ఓటింగ్‌ను, చైతన్యపూర్వక ఓటింగ్‌ను ప్రచారం చేయాలి. ఎన్నికలకు ఎన్నికలకు నడుమ రాజకీయాలలో, పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం కూడా ఎన్నికలే ప్రజాస్వామ్యం అన్న దురభిప్రాయాన్ని తగ్గిస్తుంది. నిరంతరం ప్రజాప్రతినిధులను, అధికారులను జవాబుదారీగా నిలబెట్టే చైతన్యం ప్రజలలో ఉంటే, వివిధ రాజకీయపక్షాల విధానాలను, వైఖరులను కూడా ప్రభావితం చేయవచ్చు. ఇవన్నీ దీర్ఘకాలిక లక్ష్యాలు, కర్తవ్యాలు. మరి ఈ ఏడాది చివరిలో, ఆ పైన నాలుగైదు నెలలలో జమిలిగానో, విడివిడిగానో ఎదురు కానున్న 'జడ్జిమెంట్ డే' సందర్భంలో ప్రజలు ఏమి చేయాలి? ఎన్నికల సమయంలో మాత్రమే సంకెళ్లు లేకుండా స్వేచ్ఛగా తిరుగుతారు కాబట్టి, ఓటు ఒక్కటే వారి దగ్గర ఉన్న తురుపు ముక్క కాబట్టి, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ప్రజా సమస్యలపై సమరభేరి

ప్రజలు ఎదుర్కొంటున్న అధిక ధరలు, నిరుద్యోగ సమస్యలపై దేశవ్యాప్తంగా సిపిఎం ప్రచార ఆందోళనలు చేపట్టింది. మన రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ చార్జీల పెరుగుదలతో పాటు స్థానిక సమస్యలను జోడించి ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు సమరభేరి చేస్తున్నది. ప్రజలను విస్తృతంగా కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ సంతకాల సేకరణ, సచివాలయాల వద్ద నిరసనలు, నిరుద్యోగ సమస్యపై చర్చా వేదికలు, సదస్సులు, 4వ తేదీన తహశీల్దార్ కార్యాలయాల దగ్గర పెద్దఎత్తున ప్రజలను సమీకరించి ధర్నాలు నిర్వహించాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అధికారం కోసం వ్యక్తిగత దూషణల రాజకీయం చేస్తుంటే, ప్రజల పక్షాన సిపిఎం శ్రేణులు ఉద్యమబాట పట్టాయి.

**ఆకాశాన్నంటుతున్న ధరలు**

నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన ఈ తొమ్మిది సంవత్సరాల్లో అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు వంద నుండి ఏడు వందల శాతం పెరిగాయి. ధరల పెరుగుదలను నివారించలేని ప్రభుత్వం మన దేశాన్ని ప్రపంచ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ముందుకు తీసుకుపోతామని ప్రగల్భాలాలు పలుకుతున్నది. ఇందుకు జి-20 దేశాల సమావేశాన్ని వేదికగా వాడుకుంటున్నది. రిటైల్ ధరల పెరుగుదల ఈ సంవత్సరం జూన్‌లో 4.87 శాతం వుండగా జులైలో 7.44 శాతానికి పెరిగింది. సరుకుల ధరల పెరుగుదల 11.5 శాతం, కూరగాయల ధరలు 37.3, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు 13, సుగంధ ద్రవ్యాలు 21.6, పాలు 8.34 శాతానికి పైగా పెరిగాయి. జూన్‌తో పోలిస్తే జులైలో కూరగాయల ధరలు 81.1 శాతం పెరిగాయి. గత పది సంవత్సరాల్లో ఇదే అత్యధిక పెరుగుదల. ఈ ధరల పెరుగుదల ప్రభావం పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఆదాయంలో పెరుగుదల లేకుండా ధరలు పెరగడం వల్ల గతంలో పొందుతున్న ఆహారాన్ని కూడా ప్రజలు అందుకోలేకపోతారు. దీనివల్ల ఆహార సమస్య, తద్వారా ఆరోగ్య సమస్యలు ఈ వర్గాలపై ముప్పేట దాడి చేస్తాయి. హిందూస్థాన్ యూనిలీవర్ తమ ఉత్పత్తులైన వీల్, రిన్, సర్ఫ్ ఎక్సెల్, లైఫ్‌బారు తదితర సబ్బులు, డిటర్జెంట్ల ధరలను 3 నుండి 20 శాతం వరకు పెంచింది. మోడీ గద్దెనెక్కిన నాటికి 450 రూపాయలున్న గ్యాస్ సిలిండర్ ధర నేడు 1150 రూపాయలకు ఎగబాకింది. పెట్రోల్, డీజిల్ చార్జీలు అంతు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. కందిపప్పు ధర 80 నుండి 160 రూపాయలకు పెరిగింది. మినపప్పు, వేరుశనగ, వంటనూనె ధరలు ఈ ఒక్క నెలలోనే 22 శాతం పెరిగాయి. ప్రజలకు బియ్యం అందివ్వడం కంటే ఇథనాల్ తయారదీదారుల ప్రయోజనాల కోసం తెల్ల బియ్యం, నూకల బియ్యం ఎగుమతి నిషేధించింది. ధరల పెరుగుదలకు తోడుగా పన్నుల మోత పెరుగుతున్నది. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టి పన్నుల విధానం వల్ల కేంద్రానికి పన్నుల ద్వారా వస్తున్న ఆదాయం ప్రతి మూడు నెలలకోమారు పెరుగుతూనే వుంది. ఈ పెరుగుదలను చూపించి మోడీ అనుకూల మీడియా దేశంలో మధ్యతరగతి పెరిగిందని వికృత వాఖ్యానాలు చేస్తున్నది. వాస్తవాన్ని




తలకిందులు చేసి మన దేశానికి అతి పెద్ద మార్కెట్ పెరుగుతున్న మధ్యతరగతే అని ప్రధాని మాట్లాడుతున్నారు.

ఈ ధరల పెరుగుదలను అరికట్టడంలో ఉద్దేశపూర్వకమైన నిర్లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. సరుకులను అక్రమంగా దాచి ధరల పెరుగుదలకు కారణమవుతున్న వారి పట్ల తనిఖీలు చేయడం బిజెపి ప్రభుత్వం ఆపేసింది. దీంతో సరుకుల కృత్రిమ కొరత సృష్టించి బడా వ్యాపారులు లాభపడుతుండగా, వీటిని పండించిన రైతులు దివాళా తీస్తున్నారు. ధరల పెరుగుదల నుండి ప్రజలను ఆదుకోవడానికి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి కనీస సరుకులను సరఫరా చేయాల్సిన కేంద్రం తన ఆధీనంలోని ఎఫ్‌సిఐ గోడౌన్లలో పోగుబడిన ధాన్యాన్ని రాష్ట్రాలకు పంపిణీ చేయకుండా అత్యంత క్రూరంగా వ్యవహరిస్తున్నది. ధరల పెరుగుదలపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మోడీ విధానాలను అమలు చేయడానికి పోటీ పడుతున్నది. ధరల పెరుగుదల వల్ల పేదరికం, దారిద్ర్యం, అకలి పెరుగుతాయి. 2019 నాటికి దేశంలో 3 కోట్ల 46 లక్షల మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్నట్లు సంతోష్ మెహరోత్రా విశ్లేషించారు. పేదరికాన్ని గుర్తించే లెక్కలను 2019 తర్వాత నుండి కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం నిలిపివేసింది. గణాంక శాఖను నిర్వీర్యం చేసింది.

**ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలెక్కడీ**

మొత్తం దేశ జనాభాలో 28 సంవత్సరాల లోపు వున్నవారు 65 శాతం వుండగా, అందులో 25 సంవత్సరాల లోపు వున్నవారు 45 శాతం మంది వున్నారు. 2050 నాటికి కూడా మన దేశ మధ్యస్త సగటు వయసు 38 సంవత్సరాలు మాత్రమే. అప్పటికి అమెరికా సగటు మధ్య వయసు 40 నుండి 42 సంవత్సరాలు, చైనా 39 నుండి 44 సంవత్సరాలుగా వుంటుంది. రాబోయే 15-20 సంవత్సరాల మధ్య ప్రపంచ పారిశ్రామిక కార్మికశక్తి నాలుగు శాతం తగ్గుతుండగా, మన దేశంలో 32 శాతం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం కొత్తగా ఒకటిన్నర కోటి మంది లేబర్ మార్కెట్‌లో పని చేయడానికి సిద్ధమవుతున్నారు. వీరి ఓట్లను కొల్లగొట్టడానికి 2014 ఎన్నికల సమయంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు హామీ ఇచ్చి మోడీ అధికారంలోకి వచ్చారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా వున్న ఉద్యోగాలను రద్దు చేశారు. 2017-18లో నిరుద్యోగ రేటు 4.7 శాతం వుండగా, 2018-19 నాటికి 6.3 శాతానికి పెరిగింది. కరోనా వల్ల 2020 సంవత్సరంలో ఒకేసారి 9.1 శాతానికి చేరింది. కరోనా తర్వాత ఆర్థిక వ్యవస్థ కోలుకుందని తిరిగి వేగంగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర పాలకులు బడాయి కబుర్లు చెప్పారు. నిజం దాచేస్తే దాగదు కదా! 2022 నాటికి 8.3 శాతం, 2023 మార్చి నాటికి 7.8 శాతానికి నిరుద్యోగం భారీగా పెరిగింది. ఈ జులై నాటికి గత 40 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత స్థాయికి నిరుద్యోగ రేటు పెరిగింది. మానవ వనరులు అత్యధికంగా వున్న దేశాల్లో మనం మొదటి రెండు, మూడు స్థానాల్లో వున్నాము. ఈ యువత సంఖ్యను చూపించి మన పాలకులు మాది యువ దేశమంటూ భుజకీర్తులు తగిలించుకొని ఊరేగుతున్నారు. కానీ ఈ యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పించకపోతే వారు జీవించడం ఎట్లా? డిగ్రీ, పిజీలు చదివి ఉపాధి హామీ పనులకు వెళుతున్నవారు, వాలంటీర్లుగా, మాల్స్‌లో సేల్స్ వర్కర్లుగా, కాంట్రాక్టు కార్మికులుగా అనేకమంది పనిచేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఒక కోటి యాభై లక్షల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. వీటిని భర్తీ చేయడంలేదు. దళిత, గిరిజన బ్యాక్ లాగ్ పోస్టులు లక్షల సంఖ్యలో ఖాళీగా ఉంటున్నాయి. యువతకు కొత్త ఉద్యోగాలు పొందడానికి అవసరమైన నైపుణ్యాన్ని అందించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. మన దేశంలో 2030 నాటికి సుమారు 2 కోట్ల 90 లక్షల మంది యువత సరైన నైపుణ్యం లేక ఉపాధికి దూరమవుతారని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఇటీవల ప్రకటించింది. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2021 నివేదిక ప్రకారం కూడా విద్యావంతుల్లో ఉద్యోగార్హత కేవలం 50 శాతం లోపు మాత్రమే వుంది. బి.టెక్ చదువుకున్న వారిలో 45 శాతం, ఐటిఐ చదువుకున్న వారిలో 75 శాతం మందికి ఉపాధి నైపుణ్యాలు లేవని ఇండియా స్కిల్ రిపోర్టు పేర్కొంది. వీరిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి బదులు తలల్లోకి మతోన్మాదాన్ని ఎక్కించి రాజకీయ లబ్ధి పొందడానికి బిజెపి ప్రభుత్వం శతధా ప్రయత్నిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేదలకు కొద్దిపాటి ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం నిధుల కోత కోస్తున్నది. ఈ సంవత్సరం బడ్జెట్లో రూ.30 వేల కోట్లు తగ్గించారు.

**మోడీ భజనలో తరిస్తున్న జగన్ ప్రభుత్వం**

కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్నది. విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు చేస్తున్నది. గత నాలుగు సంవత్సరాల్లో 7 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి వేల కోట్ల భారాల్ని ప్రజలపై వేసింది. ట్రూఅప్ చార్జీలు, సర్ చార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మొదలగు పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై రుద్దారు. వ్యవసాయ ఉచిత విద్యుత్‌ను, దళితులకు, గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తున్నది. పట్టణ ప్రజలపై ఆస్తిపన్ను, చెత్తపన్నుల భారాన్ని వేసింది. ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని సేవలకు చార్జీలను నిర్ణయించి అమలు చేస్తున్నది. పజా పంపిణీ ద్వారా కేవలం బియ్యాన్ని మాత్రమే అందిస్తున్నారు. గతంలో పేదలకు అందుతున్న కందిపప్పు, నూనె, ఇతర సరఫరాలను పునరుద్ధరించాలి. ఖాళీగా ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు, డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ హామీని అమలు చేయాలి. గిరిజన యువతకు స్పెషల్ డిఎస్సీ పెట్టాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పట్టణ పేదలకు జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేయించాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్ల రాయితీలిస్తూ, లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగిస్తుంది. మణిపూర్ ఘోరాల గురించి దేశం మొత్తం ఆందోళన చెందుతుంటే కార్పొరేట్ సంస్థలు అటవీ సంపదను, భూగర్భ ఖనిజాలను లూటీ చేసుకునేందుకు వీలుగా మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో చట్టాలను సవరించింది. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు సిలిండర్ ధరను తగ్గించింది. గతంలో బీహార్ ఎన్నికల సమయంలో లక్ష కోట్ల ప్యాకేజి, వివిధ రాష్ట్రాల ఎన్నికల సమయంలో పెట్రోలు, డీజల్ ధరలు పెంచక పోవడం లేదా కొంత తగ్గించడం, కర్ణాటక ఎన్నికల్లో ఉచిత వాగ్దానాలతో ప్రజలను మోసపుచ్చి వారి ఓట్లను కొల్లగొట్టడం వంటివి బిజెపి కపట రాజకీయాలకు నిదర్శనం. ఈ విధానాలను గుడ్డిగా బలపరిచే ఏ పార్టీ అయినా అంతిమంగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

## మేఘాలు ముఖం చాటేశాయి..

ఆకాశ మైదానంలో
కారు మబ్బుల క్రీడాకారుల
ఉరుకులు పరుగులు లేవు...!
భారత్ బంద్‌కు పిలుపు ఇచ్చిన
నగరంలా నిర్మానుష్యంగా వుంది
గగనం..!!

వాతావరణంలో మార్పులు వస్తున్నాయని
ఎదురు చూసిన అన్నదాతలకు
నిట్టూర్పుల మబ్బులే కనిపించాయి..!

ఈ ఖరీఫ్‌లో పంట కాలువలకొచ్చిన
అరకొర నీటితో వరి నాట్లను
రైతులు ఉత్సాహంగా ప్రారంభించారు..!


పగలూ రాత్రీ అన్నదాతలు
నింగి వంక చూస్తున్నారు గాని..

నల్ల మబ్బుల జాడ వారికి దొరకటం
లేదు..!

పొరుగు రాష్ట్రాలలో సైతం
భారీ వర్షాలు కురవక పోవటంతో
పలు ప్రాజెక్టులలో జలకన్యలు
ఆనంద నృత్యాలు చేయడం లేదు..!?
అన్ని కాలువలలో జలాలు తగ్గు ముఖం
పట్టాయి..!

వరి పొలాల్లోకి నీరు పారుదల లేక
పుడమి తల్లి మట్టి గుండె పగులు
బారుతోంది..!
పచ్చ పచ్చని పైరు రంగు మారుతోంది...!!!

నేల తల్లిని నమ్ముకున్న రైతులు
కుమిలిపోయె..!



శూన్యంలో మబ్బులు కానరావు
ఎందుకో.. ఈ సారి మేఘాలు
అన్నదాతలకు
ముఖం చాటేశాయి .. అవకాశ రాజకీయ
నేతల్లా..!?

**- జి.సూర్యనారాయణ,
దివిసీమ.**

## అదాని కంపెనీల్లో...
# అజ్ఞాత పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి చెందిన పలు కంపెనీల్లో వీరు డైరెక్టర్లుగా, వాటాదారులుగా కూడా వ్యవహరించారు. వీరు విదేశీ ఫండ్ల ద్వారా అదానీ గ్రూప్ షేర్లను క్రయ, విక్రయాలు చేస్తున్నారు. స్టాక్స్ ధరను కృత్రిమంగా పెంచి ఫలితంగా గణనీయంగా లాభాలను ఆర్జించారు. " అని ఒసిసిఆర్‌పి తన రిపోర్ట్‌లో వెల్లడించింది. అహ్లీ, చాంగ్‌లు అదాని గ్రూప్ ప్రమోటర్ల తరపున వ్యవహరిస్తున్నట్లు భావిస్తే.. ఆ గ్రూపు కంపెనీల్లోని ఇన్‌సైడర్లే 75 శాతానికి పైగా వాటాను సొంతం చేసుకున్నట్లు అవుతుందని ఒసిసిఆర్‌పి పేర్కొంది. ఇది భారత లిస్టింగ్ కంపెనీల నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. అదానీ గ్రూపు స్టాక్స్‌ల్లో వారి కుటుంబ సభ్యుల సమన్వయంతోనే అహ్లీ, చాంగ్‌లు ట్రేడింగ్ జరిపారని తమ పరిశోధనలో ఆధారాలు లభించాయని తెలిపింది. 2013లో 8 బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ.66వేల కోట్లు) ఉన్న అదాని గ్రూపు కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్.. గతేడాదికి 260 బిలియన్లకు (దాదాపు రూ.21 లక్షల కోట్లు) చేరిందని వెల్లడించింది.ఒసిసిఆర్‌పిలో ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్టర్ జార్జ్ సోరోస్, రాక్‌ఫెల్లర్ బ్రదర్స్ ఫండ్ వంటి వారికి పెట్టుబడులు ఉన్నాయి. అదాని గ్రూపు తమ కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుతోందని ఈ ఏడాది జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో ఆరోపించింది. ఇది దేశంలో పెద్ద సంచలనం కావడంతో అదాని గ్రూపు కంపెనీల స్టాక్స్ కుప్పకూలాయి. కాగా.. హిండెన్‌బర్గ్ అరోపణలను గతంలో జార్జ్ సోరోస్ సమర్థించారు. కాగా..ఒసిసిఆర్‌పి ఆరోపణలను అదాని గ్రూపు ఖండించింది. తమపై చేసిన అరోపణలకు ఎలాంటి ఆధారాలే లేవని కొట్టిపారేసింది. అదాని గ్రూపునపై వచ్చిన తాజా ఆరోపణలపై మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) విచారించనన్నట్లు తెలుస్తోంది.

**అదాని షేర్ల నేల చూపులు..**

ఒసిసిఆర్‌పి రిపోర్ట్‌లో అదాని గ్రూపు కంపెనీల షేర్లు గురువారం తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. మార్కెట్ల ప్రారంభం నుంచే ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అదాని గ్రూపులోని కీలక కంపెనీగా ఉన్న అదాని ఎంటర్‌ప్రైజెషన్ షేర్ బిఎస్ఇలో 3.77 శాతం పతనమై రూ.2,418.80కు పడిపోయింది. అదాని పోర్ట్స్, అదాని పవర్, అదాని గ్రీన్, అదాని టోటల్ గ్యాస్, అదాని ఎనర్జీ సొల్యూషన్స్, అదాని విల్మర్ సూచీలు 2 శాతం నుంచి 4.3 శాతం మేర క్షీణించాయి. ఒసిసిఆర్‌పి రిపోర్ట్‌తో అదాని గ్రూపు కంపెనీల షేర్లు దాదాపు రూ.25వేల కోట్ల మేర నష్టాలు చవి చూశాయని అంచనా. ఇంతక్రితం జనవరిలోని హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అదాని గ్రూపు కంపెనీల షేర్లు 50 శాతం పైగా నష్టపోయిన విషయం తెలిసిందే. ఓ దశలో అదాని టోటల్ గ్యాస్ 83 శాతం, అదాని ట్రాన్స్‌మిషన్ 73 శాతం, అదాని టోటల్ గ్రీన్ 50 శాతం నష్టాలను చవి చూశాయి.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్..
# 14 దుకాణాల దగ్ధం

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మార్కెట్ షాపులను తరలించే ప్రక్రియ సరిగా చేయలేదు. దుకాణాలు తరలింపు చేసేటప్పుడు కూడా వ్యాపారులకు అన్ని సౌకర్యాలతో పాటు ముఖ్యంగా భద్రత కూడా చేసిన తర్వాతనే తరలించాలని చెప్పాము. కానీ దేవస్థానం అధికారులు, ఎమ్మెల్యే ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా వారిని బదిలీ చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వం, దేవస్థానం అధికారుల నిర్లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. కాబట్టి ప్రధానంగా ఈ ప్రభుత్వం ఈ దేవస్థానం అధికారులు చొరవ తీసుకొని ఏదైతే అగ్ని ప్రమాదం జరిగిందో ఆ 14 షాపులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రధానంగా తాను డిమాండ్ చేస్తున్నానన్నారు.

# విక్రం ల్యాండర్ ను ఫోటో తీసిన ప్రజ్ఞాన్

బెంగళూరు, ఆగస్టు 31,+చంద్రయాన్ 3 ప్రయోగంలో మరో అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ తొలిసారి చంద్రుడి ఉపరితలంపై ఉన్న విక్రం ల్యాండర్ ను ఫొటో తీసింది. ఆ ఫొటోను ఇస్రో బుధవారం ట్విటర్ లో షేర్ చేసింది.ఆగస్టు 23వ తేదీన విక్రం లాండర్ విజయవంతంగా చంద్రుడి ఉపరితలంపై దిగింది. ఆ తర్వాత, మూడు గంటల అనంతరం లాండర్ సైడ్ ప్యానల్ లో నుంచి ర్యాంప్ ద్వారా చంద్రుడి ఉపరితలం పైకి ప్రజ్ఞాన్ రోవర్ అడుగుపెట్టింది. ఆరు చక్రాల ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడు ఉపరితలంపై తిరగడం ప్రారంభించింది. గత వారం రోజులుగా విక్రం ల్యాండర్ కు సమీపంలోనే తిరుగుతూ చంద్రుడి ఉపరితలాన్ని, వాతావరణాన్ని విశ్లేషిస్తుంది.చంద్రయాన్ 3 కి సంబంధించి మరో తాజా అప్డేట్ ను ఇస్రో బుధవారం షేర్ చేసింది. చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ నిలిచి ఉన్న విక్రం ల్యాండర్ ను వివిధ కోణాల్లో ఫోటో తీసింది. ఆ ఫోటోలను ఇస్రో బుధవారం షేర్ చేసింది. ఆ ఫొటోల్లో విక్రం ల్యాండర్ నిలిచి ఉన్న దృశ్యాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ప్రజ్ఞాన్ రోవర్ లోని నావిగేషన్ కెమెరా ఈ ఫోటోలను తీసింది. బుధవారం ఉదయం 7:35 గంటలకు ఈ ఫోటోలను తీసినట్లు ఇస్రో వెల్లడించింది. ఆ ఫోటోలో విక్రమ్ ల్యాండర్ కు చెందిన రెండు పేలోడ్స్ అష్ట్రజీూఇ, ఎబూం స్పష్టంగా కనిపిస్తున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువం పై పార్క్ అయి ఉన్న విక్రమ్ ల్యాండర్ ఫోటోను ఇస్రో షేర్ చేయడం ఇదే మొదటిసారి. గత వారం ల్యాండర్ నుండి చంద్రుడి ఉపరితలంపైకి దిగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ ఫోటోలను, వీడియోను ఇస్రో షేర్ చేసింది. ఆ తరువాత చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ ఫోటోలను, వీడియోను షేర్ చేసింది కానీ చంద్రుడి ఉపరితలంపై నిలిచి ఉన్న విక్రం ల్యాండర్ ఫోటోను మాత్రం బుధవారం తొలిసారిగా ఇస్రో షేర్ చేసింది.

# తలక్రిందులైన టమాటా రైతులు

తిరుపతి, ఆగస్టు 31, : టామాటా పేరు ఎత్తితేనే ప్రజలు వణికి పోయారు. కొండెక్కిన ధరతో సామాన్యుడి ఇంట టమాటా కాస్ట్‌లీ కూరగాయ అయ్యింది. రెండున్నర నెలల పాటు చూడడమే తప్ప కొనుగోలు చేయలేని స్థితికి టమాటా చేరుకుంది. దేశం మొత్తం టమాటా రేట్లు రెండున్నర నెలల పాటు చుక్కలు చూపించాయి. కొంత మంది రైతులు, వ్యాపారులు నెలలోనే కోట్లకు పడగలెత్తారు. కొన్ని చోట్ల టమాటాల కోసం హత్యలు, దొంగతనాలు జరిగాయంటే రెండు నెలలు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రెండు నెలలు ఆకాశాన్నంటిన టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో కిలో టమాటా 11కి చేరింది. ప్రజలు ఊపిరి పీల్చుకుంటుంటే రైతులు మాత్రం లబోదిబోమంటున్నారు. హైదరాబాద్‌లో కిలో రూ.200 పలికిన టమాటా ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ.24కి దొరుకుతోంది.



ఏపీలో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.218 పలుకగా, ఇప్పుడు కిలో రూ.11కి విక్రయిస్తున్నారు. జూన్ నుంచి టమాటా ఉత్పత్తి లేకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. చాలా వరకు వంట గదుల్లో టమాటా కనిపించకుండా పోయింది. అదే సమయంలో టమాటా సాగు చేసిన రైతులు కోటీశ్వరులుగా మారారు. ధరలతో కొంతమంది టమాటాలను దొంగతనం చేశారు. రైతులను దోచుకోవడం, చంపడం కూడా జరిగాయి. కొంతమంది టమాటా రైతులు తమ పొలాలను రక్షించుకోవడానికి గార్డులను నియమించుకున్నారు. టామాటాకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో రైతులు జూన్ నెలలో పెద్ద ఎత్తున టమాటా నాటారు. ఈ క్రమంలో ఉల్లి, క్యాలీఫ్లవర్ వంటి పంటలను విస్మరించారు. భారీ రాబడిని ఆశించి టమాటా సాగు చేయడం ప్రారంభించారు. అయితే ఇప్పుడు ధరలు పతనమవడంతో నష్టాల్లో కూరుకుపోయారు. ఏప్రిల్‌లో టమాటా మొక్కలు నాటానని, వాతావరణం అనుకూలించక పోవడంతో ఆగస్టు మొదటి వారం వరకు పంట రాలేదని ఓ రైతు వాపోయాడు. 'ఈ వారం 20 టన్నులు పండించగా రూ. 2.2 లక్షలు వచ్చింది. ఆగస్టు మొదటి వారంలో పంట చేతికి వచ్చి ఉంటే రూ.30 లక్షల వరకు ఆదాయం వచ్చేది. నేను దురదృష్టవంతుడిని' అంటూ అనంతపురం జిల్లాకు చెందిన టమాటా రైతు వాపోయారు. రాష్ట్రంలో చాలా మంది రైతుల పరిస్థితి ఇదే. పంట చేతికి వచ్చే నరికి ధరలు ఒక్కసారిగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మాత్రం ధరలు తగ్గడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కిలో టమాటా రూ.200 పలికితే సామాన్యుడు ఏంతిని బ్రతకాలని ప్రశ్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ అంతటా భారీ మొత్తంలో పంట కోతకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజుల్లో పెద్ద ఎత్తున టమాటా పంట చేతికి రానుండంతో ధర మరింత తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు అదనపు ఉత్పత్తి ఉందని, ఎగుమతికి అవకాశం లేదని ఏపీ వ్యవసాయ సంఘం ప్రతినిధి రవి కుమార్ అన్నారు. రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగా విక్రయించాలని చూస్తున్నారని అన్నారు. టమాటా వేగంగా పాడువుతుందని, పంట కోత కోసిన ఐదు రోజులలోపు విక్రయించాల్సి ఉంటుందన్నారు. లేకపోతే టమాటాలు ఎందుకు పనికిరావని, మరో 10 రోజుల్లో టమాటా ధర కిలో రూ.6కు తగ్గే అవకాశం ఉందని, ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు

# సింగిల్ టైమ్ ఎంపీగా గోరంట్ల



అనంతపురం, ఆగస్టు 31, +ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ది ఓ ప్రత్యేకమైన స్టోరీ. పోలీసు అధికారిగా ఉంటూ అధికార పార్టీ నేతల మీద మీసం మెలెసి.. తొడకొట్టి ప్రతిపక్ష పార్టీని మెప్పించి ఏకంగా ఎంపీ టిక్కెట్ పొందారు. అంతే కాదు ఘన విజయం సాధించారు కూడా. కానీ ఐదేళ్లయ్యేసరికి ఆయనకు రాజకీయం గడ్డు కాలం వచ్చేసింది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ లబిస్తుందా లేదా అన్న డైలమాలో పడిపోయారు. సీఎం జగన్ ను చాలా సార్లు కలిసినా... మళ్లీ నీకే టిక్కెట్ అనే భరోసా దక్కలేదు. అదే సమయంలో.. ఏదో ఓ అసెంబ్లీ నియోజకవర్గంలో అయినా చాన్సిస్తారేమోనని ఎదురు చూస్తున్నా.. ఇంత వరకూ అలాంటి సంకేతాలు రాకపోవడంతో.. మాధవ్ కూడా సైలెంట్ గానే ఉంటున్నారు. పోలీసు అధికారిగానున్న సమయంలోనూ ఆయన చుట్టూ అనేక వివాదాలున్నాయి. ఎంపీ అయిన తరువాత చుట్టుముట్టిన వివాదం ఆయన మొత్తం జీవితాన్నే దెబ్బకొట్టేసిందా అన్నట్టుగా మారింది. మహిళతో నగ్నంగా వీడియో కాల్ మాట్లాడారంటూ సోషియల్ మీడియాలో సాగిన ప్రచారంతో ఆయన ప్రతిష్టను దెబ్బతీసింది. ఆ వీడియోపై పెద్ద దుమారమే రేగి, తరువాత చల్లారినప్పటికీ ఆయనకు మాత్రం మాయని మచ్చగానే మిగిలింది. అప్పటి నుంచి ఆయన రాజకీయంగానూ అంత క్రియాశీలకంగా కనిపించడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తదితరులు ముఖ్యమైన నాయకులు వచ్చినప్పుడు తప్పా తక్కినప్పుడు ఎక్కడా ఆయన కనిపించడం లేదు. పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల సమీక్షల్లోనూ ఆయనకు పిలుపు రావడం లేదు. మరికొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థుల అన్వేషణ మొదలుపెట్టాయి. వైసిపి కూడా ఎవరైతే సరిపోతారన్న దానిపై దృష్టి సారించిందనే చర్చ సైతం నడుస్తోంది. అయితే మాధవ్‌కు ఈసారి అవకాశం దాదాపుగా లేదనే ప్రచారమే సాగుతోంది. దీంతో కొత్తగా టిక్కెట్టు ఆశించే వారు సైతం తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ముఖ్యమైన నాయకులను, ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులను కలువడం, తమకు అవకాశం కల్పించాలన్న విజ్ఞాపనలను సైతం అందజేస్తున్నారు. ఎంపీగా కేంద్రం ద్వారా వచ్చే నిధులతో చేపట్టే కార్యక్రమాలు అనేకముంటాయి. వాటిని సాధించేందుకు ఆయన పెట్టిన కృషి చేయలేదన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు ధర్మవరం, హిందూపురం, సోమందేపల్లి ప్రాంతాల్లో చేనేత పరిశ్రమ విరివిగా ఉంది. ఈ పరిశ్రమకు కేంద్రం ఊతమిస్తోంది. అక్కడి నుంచి ప్రత్యేకమైన నిధులు రాబట్టలేకపోయారన్న విమర్శలున్నాయి. అదే విధంగా ఈ ప్రాంతంలోనే పట్టు పరిశ్రమ ఉంది. ఈ పట్టు రైతులకు, రీలర్లకు రావాల్సిన రాయితీలు రాలేదు. దీనిపైనా ఆయన స్పందించిన దాఖలాలు ఎక్కడా లేవ్న అసంతృప్తి ప్రజ్లలో ఉంది. ఇక రైల్వేకు సంబంధించి కొత్త ప్రాజెక్టు ఏఒక్కటీ ఈ నాలుగేళ్లలో సాధించలేకపోయారని అంటున్నారు. అన్ని విధాలుగా మైనస్‌లు కనిపిస్తూండటంతో మాధవ్ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.

# భయపెడుతున్న మరో వైరస్

దేశంలో మరో వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో స్వైన్ ఫ్లూ కేసుల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఆయా రాష్ట్రాలకు పొరుగున ఉన్న హైదరాబాద్‌లో స్వైన్ ఫ్లూ కేసుల చాలా తక్కువ సంఖ్యకే పరిమితమైందని వైద్యులు చెబుతున్నారు. అయితే చాలా మంది స్వైన్ ఫ్లూ సాధారణ లక్షణాలను కలిగి ఉన్నా తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారికి వైరస్ నిర్ధారణ కోసం పరీక్షలు చేస్తున్నారు. అవసరం అయిన వారికి కోవిడ్ -19కి పరీక్షలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వైరస్ ఏంటో గుర్తించలేదని, కానీ ఈ వైరస్ సోకిన శ్వాసకోస ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. వైరస్ సోకిన వారికి గాంధీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ లో స్వైన్ ఫ్లూ, కోవిడ్-19, ఇన్‌ఫ్లుఎంజా ం, ఇన్‌ఫ్లుఎంజా ః పరీక్షలు చేస్తున్నారు. రెండు మూడు నెలలుగా కొంత మందిలో వైరస్ గుర్తించామని, అనేక మంది తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నట్లు తేలిందని వైద్యులు చెబుతున్నారు. వారికి కరోనా వైరస్, స్వైన్ ఫ్లూ, ఇన్‌ఫ్లుఎంజా పరీక్షలు తెలిపారు. సాధారణంగా, ఇన్‌ఫ్లుఎంజా ఉన్నవారు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. మామూలుగా ఆక్సిజన్ లెవెల్స్ తగ్గినప్పుడు స్వైన్ ఫ్లూ, కోవిడ్ -19 కోసం పాజిటివ్ చేస్తారని, కానీ ఇప్పుడున్న పరిస్థితి అలా కాదని గాంధీ హాస్పిటల్ వైద్యులు చెబుతున్నారు. ఇది కొత్త తరహా శ్వాసకోశ వైరస్ కావచ్చని అభిప్రాయపడ్డారు. దీనిపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్యం చేస్తున్నారు. వైరస్ ప్రమాదకర స్థాయిలో లేదన్నారు. ఈ కేసులన్నింటిలో రికవరీ రేటు ఇప్పటి వరకు 100% ఉందని, రోగ లక్షణాలు ఉన్న వ్యక్తి చికిత్స ద్వారా ఐదు రోజులలోపు కోలుకుంటున్నారని చెప్పారు.అంతేకాకుండా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు వైరస్‌ల మనుగడకు ప్రతికూల పరిస్థితులను సృష్టిస్తాయన్నారు. ఈ కేసుల్లో కొన్ని స్వైన్ ఫ్లూ, కోవిడ్ -19 లక్షణాలను పోలి ఉన్నాయని, పరిస్థితి ఆందోళనకరంగా లేదన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మానవులను ప్రభావితం చేసే 200 కి పైగా శ్వాసకోశ వైరస్లు ఉన్నాయి. వాటిలో ఇన్‌ఫ్లుఎంజా వైరస్లు, రైనోవైరస్, ఎంట్రోవైరస్, సార్స్, ఎంఈఆర్ఎస్, కరోనా వైరస్లు, శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్, పారా ఇన్‌ఫ్లుఎంజా వైరస్ సర్వసాధారమైనవి. ఇవి తేలికపాటి రూపంలో ఉంటాయి. వీటికి ఎలాంటి పరీక్షలు అవసరం లేదు. ఐదు నుంచి ఏడు రోజులలోపు తగ్గిపోతాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇప్పటికీ కొన్ని స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్నాయని తెలుస్తున్నా, రాష్ట్ర ఆరోగ్య అధికారులు వీటిపై భిన్నంగా స్పందిస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం ఈ సంవత్సరం ఇప్ప టివరకు స్వైన్ కేసులు 50 కంటే తక్కువగా ఉన్నాయి. గత సంవత్సరం 256 స్వైన్ ఫ్లూ కేసులు నమోదయ్యాయి. మనం ఎప్పటికప్పుడు స్వైన్ ఫ్లూ కేసులను చూస్తామని, కానీ అందరికీ పరీక్షలు చేయడం లేదని ఆరోగ్య అధికారి ఒకరు తెలిపారు. లక్షణాలు ఉన్న చాలా మంది పారాసెటమాల్ మాత్రలు వేసుకుని మూడు రోజుల్లో కోలుకుంటున్నారని, అందుకే వారు పరీక్షలకు కూడా రారని అన్నారు. మొత్తంగా ధృవీకరించబడిన కేసులు చాలా తక్కువ అని ఆయన తెలిపారు. పంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొవిడ్ కొత్త వేరియంట్లతో ప్రమాదం ముంచుకొస్తున్నది. 55పైగా దేశాల్లో ఎరిస్ కొవిడ్ కేసులు నమోదైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వైరస్‌ను 'వేరియంట్ అండర్ మానిటరింగ్'గా వర్గీకరించింది. కొత్త రూపాంతరాల్లో అదనపు ఉత్పరివర్తనాలు కనిపిస్తున్నాయని, అవి ఇన్ఫెక్షన్‌ను పెంచుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. టీకా తీసుకొని, గతంలో కొవిడ్ బారినపడి కోలుకున్న వారికి సైతం ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వేగంగా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌లో ప్రభావం ఎంత మేరకు ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మిగిలింది. కొత్త వేరియంట్లు బీఏ.2.86, ఈజీ.5.1 వేరియంట్లతో భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ గతంలోనూ భారత్‌లో కనిపించింది. అయితే, దీంతో కేసుల పెరుగుదల, తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం లేదని నిపుణులు చెబుతున్నారు.కరోనా కొత్త వేరియంట్ బీఏ.2.86 ఒమిక్రాన్‌0 వేరియంట్ నుంచి పుట్టుకువచ్చిన రూపాంతరం కావచ్చని పేర్కొంటు. ఇజ్రాయెల్, డెన్మార్క్, యూకే, యూఎస్‌లలో ఈ వేరియంట్ కారణంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఈజీ.5.1 ఏరిస్ వేరియంట్ కేసులు ఇప్పటి వరకు 55 కంటే ఎక్కువ దేశాల్లో రికార్డయ్యాయి. ఈ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ వేగంగా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ పరంగా మరింత తీవ్రంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ దీని కారణంగా వ్యాధితీవ్రతలో గణనీయమైన తేడా కనిపించలేదని.. ఈ రెండు వేరియంట్లతో ఆందోళనపడాల్సిన పని లేదని చెబుతున్నారు.భారత్‌లో కరోనా పూర్తిగా ప్రస్తుతం చాలా నియంత్రణలో ఉన్నది. గత 24 గంటల్లో దాదాపు 60 మందికి వైరస్ సోకింది. భారతదేశంలో ః౦.2.86 వేరియంట్ ప్రమాదం ఎక్కువగా లేదు. ఒమిక్రాన్ సుమారు 20నెలలుగా ఉండగా.. ఇన్ఫెక్షన్ విషయంలో గణనీయంగా మార్పులేదు. ఈ పరిస్థితుల్లో కొత్త వేరియంట్లు ఏదైనా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశాలు చాలా తక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో పెద్ద సంఖ్యలో జనం ఒమిక్రాన్ బారిన పడ్డారు. కాబట్టి కొత్త వేరియంట్ల నుంచి వ్యాధి తీవ్రత ప్రమాదం పెంచే అవకాశాలు తక్కువని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త వేరియంట్‌ల బెదిరింపుల దృష్ట్యా, దాన్ని లక్ష్యంగా చేసుకుని కొత్త వ్యాక్సిన్‌లను తయారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సెప్టెంబర్ చివరి నాటికి కొత్త వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇంకాఎఫ్‌డీఏవాటినిధ్రువీకరించలేదు.చాలామందికిచివరికొవిడ్‌డోసువేసిఆరునుంచి8నెలలు కావొస్తుండగా..దాంతో రోగనిరోధకశక్తి బలహీనంగా ఉండవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ పాత్ర ఎంతో కీలకం !: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

### కృష్ణా విశ్వవిద్యాలయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ప్రారంభం



మచిలీపట్నం ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిది: ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే బ్యాంకింగ్ వ్యవస్థ అత్యంత ముఖ్యమని,దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ పాత్ర ఎంతో కీలకమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారుబుధవారం స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఆధునికీకరించిన విశ్వవిద్యాలయ శాఖను కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశ జనాభాలో 60 శాతం మంది 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారని, వారి మేధోశక్తికి తగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయ క్యాంపస్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి స్థాయి బ్యాంకు శాఖగా రూపుదిద్దుకోవడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. గతంతో సరిపోల్చితే, జిల్లాల పునర్విభజన అనంతరం కృష్ణాజిల్లా గణనీయంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, వందల ఏళ్ల చరిత్ర ఉన్న మచిలీపట్నం పోర్టు పనులను వేల కోట్ల రూపాయలను కేటాయించి ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించడం ఎంతో విప్లవాత్మకమైన పరిణామమని అన్నారు, అలాగే సెప్టెంబర్ మొదటి వారం నుంచి మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కావడం ఎంతో శుభ సూచికమన్నారు. కృష్ణా విశ్వ విద్యాలయంలో ఉద్యోగ ఉపాధి ఆధారిత కోర్సులను ప్రారంభించాలని కలెక్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు సూచించారు. మచిలీపట్నం పోర్టు ద్వారా పలువురికి ఉపాధి లభిస్తుందని పోర్ట్ ట్రాన్స్ పోర్ట్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్, ఆక్వా, మెరైన్ ఎక్స్ పోర్ట్ డెవలప్మెంట్ మేనేజ్మెంట్ తదితర కోర్సులను కృష్ణా విశ్వ విద్యాలయంలో ప్రవేశపెడితే మిగతా యూనివర్సిటీల కన్నా భిన్నంగా ఉంటుందని పలువురు విద్యార్థులు ఆయా కోర్సులను అధ్యయనం చేసేందుకు ఆసక్తి చూపుతారని కలెక్టర్ అన్నారు. మచిలీపట్నం నుంచి యూనివర్సిటీకి వచ్చే రహదారులకు మహర్దశ పట్టనుందని, ఆయా రోడ్ల నిర్మాణం ప్రస్తుతం టెండర్ ప్రక్రియ దశలో ఉన్నాయని త్వరలో యూనివర్సిటీకి మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పడనున్నట్లు విద్యార్థిని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య కలెక్టర్ పి. రాజాబాబు ప్రకటించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధునికమైన బ్యాంకు సేవలను కృష్ణా విశ్వవిద్యాలయంకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగులతో పాటు పరిసరాల్లోని, ఆక్వా రైతులు, ప్రజలు కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ డి సూర్యచంద్రరావు, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీవిద్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ విజయవాడ మనీష్ కుమార్ సింగ్, రీజనల్ మేనేజర్ ఫణి రామ్ కుమార్, చీఫ్ మేనేజర్ మచిలీపట్నం మెయిన్ బ్రాంచ్ కె.రామారావు, చీఫ్ మేనేజర్ క్రెడిట్,ఎన్ పిఏ టి. ఏసు పాదం, చీఫ్ మేనేజర్ (ఆపరేషన్స్) మురళీధర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## హయగ్రీవ స్వామి ఆలయంలో ప్రత్యేక అర్చనలు



మచిలీపట్నం ఆగస్టు 31 ప్రజా పాలన: హయగ్రీవ స్వామి ఆవిర్భవించిన రోజు, విఖనస మునీంద్ర జయంతి సందర్భంగా బచ్చుపేట లో వేంచేసిన లక్ష్మీ హయగ్రీవ స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక అర్చనలు జరిగాయి. హెూమాలు, అభిషేకాలు నిర్వహించారు. అన్న సమారాధణ జరిగింది.

# వేడుకగా మహా భారత ఉత్సవాలు

### ద్రౌపదీ సమేత ధర్మరాజును దర్శించుకున్న..తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 30, (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి లో ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయాన్ని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దర్శించారు. మహాభారత ఉత్సవాలలో భాగంగా బుధవారం కీలక ఘట్టమైన దుర్యోధన వధను తిలకించారు. దుర్యోధన వేషంలో ఉన్న వ్యక్తితో మోహిత్ రెడ్డి భీమునిగా గద పట్టుకుని చేసిన పోరాట విన్యాసం ఆకట్టుకుంది. పగటి పూట జరిగే మహాభారత ఘట్టాలలో చివరిది.. అత్యంత ప్రజాదరణ కలిగినది ధుర్యోధన వధగా నిర్వహకులు పేర్కొన్నారు. ఈ ఘట్టం ప్రజలను ఎంతగానో అలరించింది. అంతకుముందు సారె తో ఆలయం వరకు ర్యాలీగా వెళ్లిన మోహిత్ రెడ్డికి నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం ద్రౌపదీ సమేత ధర్మరాజుల వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మోహిత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆనక ధుర్యోధన వధ ఘట్టం లో మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. హిందూ సంస్కృతి సృష్టికి ముఖ్యమైన అంశాలలో మహాభారతం ఒకటి అని మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ మహాభారతం చదవడానికి ప్రధాన కారణం చారిత్రక ప్రాముఖ్యత కాదన్నారు. విస్మయాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించే శక్తివంతమైన, అద్భుతమైన వచనంగా అభివర్ణించారు. దుర్యోధనుని వధ ఘట్టంలో ఆయన రక్తంతో (కుంకుమతో) తడిసిన ఆ మట్టిని ప్రజలు పోటీ పడి తీసుకెళతారు. ఆ మట్టిని తమ గాదెలలో వేస్తే తమ గాదె ఎన్నటికి తరగదని ప్రజల విశ్వాసం. అలాగే ఆ మట్టిని తమ పొలాల్లో చల్లితే తమ పంటలు సంవృద్ధిగా పండతాయని ప్రజల నమ్మకం.. ఈ కార్యక్రమంలో ధర్మకర్త విరూపాక్షి శంకర్ రెడ్డి, కోటేశ్వర రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, సుధాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, ఇతర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం



గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి : శ్రావణ పూర్ణిమ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా, గోనెగండ్ల మండలం, హెచ్ . కైరవాడి గ్రామం లోని శ్రీ రామాలయం నందు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు వేదపండితులు ఇంద్రకంటి రాజేంద్ర శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రత మహాత్మ్యాన్ని గురించి సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ సత్యమే ఈశ్వరుడని, సత్యాన్ని నమ్ముకుంటే అనంతమైన పుణ్యఫలం అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామాలయ కమిటీ అధ్యక్షులు కె.శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి జయంతి సత్యనారాయణ శ్రేష్టి, ధర్మజాగరణ ప్రముఖ్ డమాం జగదీష్, అర్చకులు తరిమెళ్ళ జనార్ధనయ్య, శంకరయ్య, రమణయ్య, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరాచారి, వి. నరసింహులు, కె. కౌలుట్ల, కె. కృష్ణమూర్తి ఆచారి, సి.జయరాముడు, బి శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, బి దుర్గన్న, బి.దేవశర్మ, రంగారెడ్డి, కె.కాళిదాసాచారి, వి మల్లికార్జున, బి.శివరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం




నరసాపురం, ఆగస్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజకవర్గ జనసేనపార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు, జనసైనికులకు పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు భవన నిర్మాణ కార్మికులతో సహపంక్తి భోజనాలు నిర్వహించడం, రెల్లి గ్రామాలను సందర్శించి అక్కడ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం, బడుగు బలహీనర్గాల వసతి గృహాలను సందర్శించి వారికి అవసరమైన వస్తువులు అందజేయడం, పేదలైన వికలాంగులకు అవసరమైన వస్తువులను అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, జన సైనికులు, వీరమహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, జక్కం బాబ్జి, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, వలవల నాని, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, ఆకుల వెంకటస్వామి, గంటా కృష్ణ, నిప్పులేటి తారక రామారావు, వాతాడి రమేష్, పోలిశెట్టి నళిని, సముద్రాల సత్యవాణి, బందెల ఎలేషా, పోలిశెట్టి సాంబ, పసుపులేటి అభి, గణేష్న శ్రీరామ్, ఉప్పులూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రౌతు శ్రీనుని గ్రీవెన్స్ ప్రధాన కార్యదర్శిగా నియామకం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఆగస్ట్ 31:ఆనందపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులను గ్రీవెన్స్ విభాగం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రౌతు శ్రీనును నియమించారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకెళ్లే విధంగా పార్టీఅభివృద్ధి కోసం కృషిచేసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తూ పార్టీ విధానాలకు అనుగుణంగా ఉన్నందుకు సంతోషంగా ఈ పదవి దక్కిందని తెలిపారు. అందుకు భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావుకు, ఆనందపురం స్థానిక నాయకు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 30వ రోజులుగా రాజన్న ఉచిత భోజన



జగ్గయ్యపేట ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిధి:నియో జకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉద యభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి పొన్నం లక్ష్మయ్య –బాపన మ్మ కుమారులు పొన్నం రామారావు ఉద్యోగ విర మ ణ సందర్భంగా అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేశారు ని యోజకవర్గం నుండి పలు పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన విద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారస్తులు వి విధ వృత్తులకు చెందినవారు పట్టణానికి చెందిన ని రుపేదలు,అనాథ వృద్ధులు,నిరాశ్రయులు 720 మంది రాజన్న ఉచిత భోజనం చేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



కంచికచర్ల ఆగస్టు 31 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణం లోని ఓ.సి. క్లబ్ లో గొర్రెపాటి వెంకటరత్నం కుమా రుడి వివాహ వేడుకలోశాసనమండలి సభ్యులు డా క్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని నూతన వ ధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలుతెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## అనుబంధాలకు “రక్షాబంధనం”

### మంత్రి అంబటి కి రాఖీ కట్టిన డా..గీతా హాసంతి ఆశీర్వదించిన మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి : ప్రజాపాలన :మన సంస్కృతి, సాంప్రదాయాలలో రాఖీ పౌర్ణమికి విశేషమైన ప్రాచుర్యం, ప్రాధాన్యత ఉందని అనుబంధాలకు రక్షాబంధనమైన రాఖీలు కట్టుకోవడం సోదర సోదరీమణుల మధ్య బాంధవ్యాలకు ప్రతీకని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన నివాసంలో రాష్ట్ర కో అపరేటీవ్ ఫైనాన్స్ డైరక్టర్, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హసంతి మంత్రి అంబటి కి రాఖీ కట్టారు. ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబుకు రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## వై.ఎన్ కళాశాలలో విశ్వసంస్కృత దినోత్సవం

నరసాపురం, ఆగస్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్




కళాశాలలో గురువారం సంస్కృత విభాగం ఆధ్వర్యంలో విశ్వ సంస్కృత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. కనకారావు మాట్లాడుతూ సంస్కృత భాష అన్ని భాషలకు తల్లి వంటిదని సకల విజ్ఞానములకు నిధి వంటిదని అన్నారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిత్య జూనియర్ కళాశాలకు చెందిన ఎస్.టి.పి. కోదండపాణి మాట్లాడుతూ సంస్కృతం లేకపోతే మనిషి జీవన విధానం లేదని సమాజంలో మానవీయ విలువలు పెరగాలంటే సంస్కృతాన్ని చదవాలని అన్నారు. సంస్కృత శాఖ అధ్యక్షురాలు డాక్టర్. కే.వి.ఆర్.బి. వరలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి, సదాచారమునకు సంస్కృతం మూల ఆధారమని విజయమునకు, విజ్ఞానమునకు హేతువైన హయగ్రీవుని జయంతి శ్రవణపూర్ణిమ రోజేనని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, ఆర్.వి. లక్ష్మీదేవి, పి.మల్లికార్జున రావు, వై.వి. రావు, కే.ఎల్. గణేష్, మాంకోజ్, సి.హెచ్ సాయికృష్ణ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలకు గడప గడపకు మన ప్రభుత్వంతో పరిష్కారం

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పరిష్కారం లభిస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 63 వ డివిజన్ 279 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉడాకాలనీలో విస్తృతంగా పర్యటించి.. 215 గడపలను సందర్శించారు. డివిజన్లో ఎక్కడకు వెళ్లినా, ఏ కుటుంబం తలుపుతట్టినా.. సంక్షేమ పథకాలు అందుతున్నాయనే ప్రజలు చెబుతున్నారని మల్లాది విష్ణు అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డినే మరోసారి తమ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు నాలుగేళ్లలో జరిగిన మేలును బుక్ లెట్ల ద్వారా తెలియజేశారు. తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు.ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలకు మోసగించేందుకు మరో కొత్త ముసుగుతో తెలుగుదేశం పార్టీ సిద్ధమైందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. ముఖ్యంగా చంద్రబాబు చెబుతున్న 'పూర్ టూ రిచ్' కార్యక్రమం పేరు విని ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో నిరుపేదలు లేరా? అని ప్రశ్నించారు. వారిలో ఎంత మందిని కోటీశ్వరులను చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా చేశానని డబ్బాలు కొట్టుకునే బాబు పేదల సంక్షేమాన్ని ఏనాడైనా భుజానికెత్తుకున్న సందర్భం ఒక్కటైనా ఉందా? దసరాకి మేనిఫెస్టో విడుదల చేస్తామంటూ చంద్రబాబు ప్రచార ఆర్భాటం తప్ప చివరకు విడుదల చేసేది వైఎస్సార్ సీపీ పథకాలతో కూడిన కాపీ మేనిఫెస్టో అని ఎద్దేవా చేశారు.చంద్రబాబు, లోకేశ్ లు ఎన్ని కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డిని ఢీకొనలేరని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, నాయకులు పసుపులేటి యేసు, మోదుగుల గణేష్, సీహెచ్ రవి, టెక్యం కృష్ణ, తిరుపతిరావు, పెండ్యాల అనిల్, చిన్నారి, ఏసు, నాని, కమలేష్, సూర్యనారాయణ, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువు ఎవరు దొంగలించని సంపద అంటూ వీధినాటిక ప్రదర్శన

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి: ఆగష్టు 31: చదువుకోవడం ద్వారా సామాజిక పరిస్థితులపై అవగాహనతో పాటు జీవితాన్ని అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడుతుందని వీధినాటిక ద్వారా కళాకారులు సందేశం ఇచ్చారు. భీమిలిలోని ఎస్. ఓ .ఎస్ ఆధ్వర్యంలో నగరానికి చెందిన భద్రం ఫౌండేషన్ కళాకారులు భీమిలి పరిసర ప్రాంతాల్లో "చదువు ప్రాముఖ్యత " పై వీధి నాటకాలు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళ, బుధవారాల్లో రేవడి , కురపల్లి అన్నం పేట గ్రామాల్లో కళాకారులు ఈ వీధి నాటక ప్రదర్శనలు చేశారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువు ద్వారానే విజ్ఞానం పెంపొందించుకోవచ్చని నాటికలో చెప్పారు. విద్య ఎవరూ ..దొంగిలించని సంపద అని, విద్యను అభ్యసించడం ద్వారా ప్రపంచాన్ని అవగాహన చేసుకోవచ్చు అన్నారు. చదువుకోవటం ద్వారా తమను తాము అభివృద్ధి చేసుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి దేశాభివృద్ధికి ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. భీమిలి ఎస్ .ఓ. ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుర్గరాజు ఆధ్వర్యంలో డేవిడ్ రాజు , రమణ, చందు , శ్రీకాంత్, కుమారి తదితరులు వీధి నాటికలో నటిస్తున్నారు. స్థానిక యానిమేటర్లు జానకి, శ్యామల సహకారం అందించారు.

## రోడ్డు ప్రమాదంలో బి.టెక్ విద్యార్థికి గాయాలు

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఆగస్ట్ 31:భీమునిపట్నం రోడ్డు ప్రమాదంలో బి.టెక్ చదువుతున్న విద్యార్థికి గాయాలయ్యాయనీ భీమిలి పోలీసులు తెలిపారు. వివరాలిలాఉన్నాయి. విశాఖ,మద్దిలపాలెం కెఆర్ ఎం కాలనీకి చెందిన తాండ్ర వివేక్ ఆనంద్ (18) దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ద్వితీయసంవత్సరం చదువుతున్నాడు. అయితే మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వద్దామనీ కళాశాల వద్ద బస్సు కోసం చేస్తున్నాడు.కాగా విజయనగరం నుంచి విశాఖ వెలుతున్న క్రేన్ వివేక్ ఆనంద్ ను ఢీకొనడంతో కడుపు,ఛాతీ మీద గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే కళాశాల విధ్యార్ధులు సంగివలస ఎఎన్ హెచ్ కు చికిత్స నిమిత్తం తరలించారు. వివేక్ ఆనంద్ తండ్రి ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ బుక్ చేసి ఎస్.ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు.

## గడప గడపకు మాన ప్రభుత్వంలో భాగంగా స్మశాన వాటిక షెడ్లు పనులు ప్రారంభం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఆగస్ట్ 31:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలకు మేరకు ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ నందు ఈరోజు గడప గడప కి మన ప్రభుత్వం నిధులు తో గంభీరం బీసీ కాలనీ మరియు గంభీరం గ్రామం స్మశాన వాటిక షెడ్లు పనులను నెల రోజుల క్రితం ప్రారంభించారు దని నిమిత్తం ఈరోజు స్లాబ్ వేయటం జరుగుతుంది ఈ కార్యక్రమానికి గంభీరం పంచాయితీ వైస్ ఎంపీపీ బొట్ట ధనలక్ష్మి బొట్ట రామక్రిష్ణ వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు రామక్రిష్ణ మాట్లాడుతూ మా జగన్న ప్రజల కోసం పని చేసే మనిషి ఆయన అడుగు జాడల్లో నడవటం మాకు దక్కిన అరుదైన అవకాశం అని పేర్కొన్నారు

## ఫీజులదోపిడీ విషయము పై కిడ్డీస్ స్కూల్ యాజమాన్యాన్ని విచారణ జరపాలి: ఆర్ యు యస్ యఫ్ డిమాండ్




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి: డివిజన్ లో డి పి ఈ ఓ, డి ఏ ఓ ఆఫీస్ సిబ్బందికి ఆర్ యు యస్ యఫ్ ఆధ్వర్యములో మెమోరాండం ఇవ్వడంజరిగింది జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఉన్నటువంటి కిడ్డీస్ స్కూల్ యాజమాన్యం చదువు పేరుతో ఫీజులు దోచేస్తున్నారు గోడకు ఫీజుల పట్టిక అతికించకుండా ఇష్టనుసారంగా వేలకు వేలు డబ్బులను వసూళ్లు చేసి వాళ్ళ ఖాతల్లోకి నింపుకుంటున్నారు ప్రభుత్వాము మరియు ప్రభుత్వ విద్య అధికారులు మాత్రం నోరు మేదపకుండా కిడ్డీస్ స్కూల్ యాజమాన్యం ఇచ్చిన ముడుపులను పుచ్చుకొని ఆఫీసుల్లో నిద్దుర పోతున్నారు ప్రభుత్వానికి చాలా సార్లు నాన విధాలుగా కిడ్డీస్ స్కూల్స్ సమస్య తెలిపిన కాలయాపనచేస్తూ రోజులు గడుపుతున్నారు ఇలా ఊరుకనే ఉంటే ప్రవేట్ విద్యాస్థంస్థల ఫీజుల అక్రమాలు అనేవి ఎక్కువగా జరుగుతాయి విద్యార్థులు చదువుకుందాం అన్న చదువు దొరకుండా పోతుంది కాబట్టి విద్య అధికారులు ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే కిడ్డీస్ స్కూల్ కి వచ్చి ఫీజుల దోపిడీని అరికట్టాలని ఆర్ యు యస్ యఫ్ గా డిమాండ్ చేస్తున్నాము. ఈకార్యక్రమంలో జలంధర్,, నవీన్, కుమార్, రాజు, రామ్ నాయకులు పాల్గొన్నారు

## పెరిగిన ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో రణభేరి పోస్టర్ విడుదల చేసిన సిపిఎం జోన్ కమిటీ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఆగస్ట్ 31:పెరిగిన ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో రణభేరి పోస్టర్ విడుదల చేసిన సిపిఎం జోన్ కమిటీ బిజెపి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ నాలుగు వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనండి పెంచిన విద్యుత్తు వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ పన్నులు రద్దు చేయాలని నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయాలని స్టీల్ ప్లాంట్ విద్యుత్తు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయాలని రైతులకి పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉంచాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కి నిధులు పెంచాలని మోడీ తమ ప్రియ మిత్రులు అదాని కార్పొరేటర్ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరిస్తున్నది దీనిని రాష్ట్రాలపై బలవంతంగా రుద్దుతుంది ఇతర రాష్ట్రాల వలె విద్యుత్తు ప్రైవేటీకరణ తిరస్కరించకుండా జగన్ ప్రభుత్వం కేంద్రానికి భజన చేస్తున్నది విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే విద్యుత్ చార్జీలు భారీగా పెంచింది ఇప్పుడు నెలవారి పెంపుదలకు రంగం సిద్ధం చేస్తున్నారు వీటికి తోడు ట్రూ ఆఫ్ చార్జీలు సర్ చార్జీలు కస్టమర్ చార్జీలు ఫిక్స్డ్ చార్జీలు ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో రెట్టింపు భారాన్ని ప్రజలపై రుద్దుతున్నారు ఈ భారాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నాలుగున తేదీన ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద ధర్నాలు జయప్రదం చేయాలని కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవ్వ నర్సింగరావు రాము వెంకట్రావు నాగరాజు పాల్గొన్నారు

## లోకేష్ యువగళంతో వైసీపీలో వణుకు




భీమవరం, ఆగస్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వందలరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం యువగళం సంఘీభావ యాత్ర నిర్వహించారు. వీరవాసరం మండలం నందమూరిగరువు ఆంజనేయస్వామి గుడివద్ద నుండి వీరవాసరం సెంటర్ వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెదేపా యువనేత నారా లోకేష్ 200 రోజులుగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రతో వైసిపి నాయకులలో వణుకు మొదలైందని జగన్ అసమర్థ ముఖ్యమంత్రిగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 2 తేదీన కాకినాడలో టిడిపి అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న జోన్-2 క్లస్టర్, యూనిట్ ఇంచార్జిల సమావేశానికి క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. జిల్లాపార్టీ అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెదేపా జిల్లా ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో సంఘీభావ యాత్ర నిర్వహిస్తున్నామని నారా లోకేష్ యువగళం పాదయాత్ర త్వరలో ఉండి నియోజకవర్గంలోకి ప్రవేశించి భీమవరం నియోజకవర్గానికి రానున్నట్లు తెలిపారు. వీరవాసరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ శారీరికశ్రమను, అలసటను లెక్కచేయకుండా ఉత్సాహంగా స్థానిక ప్రజలతో కలిసి నడుస్తున్న తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రపార్టీ కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడిదల చిరంజీవి పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఉత్తరప్రదేశ్ లో న్యాయవాదులపై జరిగిన పాశవిక దాడిని ఖండిస్తూ గురువారం ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఇటీవల న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులను ఖండిస్తూ గురువారం న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూషన్ కమిటీ ఏకగ్రీవ తీర్మానంతో విధులు బహిష్కరించారు.న్యాయవాదులపై క్రూరంగా దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముద్దాయిలపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసి అడ్వకేట్స్ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయవాదులు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య,గౌరవ అధ్యక్షులు చెలంకూరి రామకృష్ణ,జనరల్ సెక్రటరీ బొంగుళూరి మధుబాబు,వైస్ ప్రెసిడెంట్ మళ్ళ గంగాధర్రావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,చీఫ్ అడ్వైజర్ కిలపర్తి శ్రీనివాస్, బిల్డింగ్ కమిటీ చైర్మన్ పలివెల నాగేంద్రరాజు,లేడీ రిప్రజెంటేటివ్ మాదాల మంజూష,అవసరాల దేవి, సీనియర్ న్యాయవాదులు గరిమెల్ల సుబ్రహ్మణ్యం,రమణము వెంకట్రావు,రాజాల చిట్టిబాబు, పిల్లి బలరాముడు,ఆకాశపు కేశవ నాగ మల్లేశ్వరరావు, బండారు నరసింహరావు, రాయి అచ్యుత్ రామారావు, రాజాల సీతారామరాజు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ మరుగుదొడ్లు ఆక్రమణకు సిద్ధపడుతున్న నాయకులు మౌనంగాగా వున్న కమీషనర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : ఈ ఎమ్మిగనూరు పట్టణంలోని కోర్టు రోడ్డు లో ఆంజనేయ స్వామి గుడి వద్ద మున్సిపాలిటీ. దాదాపు ముప్పై ఏళ్ల క్రిందట మహిళలకు మరుగుదొడ్లు నిరమ్మించింది. ఈ స్థలం పూర్వం నుండి కూడా ప్రభుత్వ స్థలంగా ఉన్నట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది. దాదాపు ఐదారు సెంట్లలో గల ఈ స్థలం సర్వే నెంబర్ 216 లో వుంది.మరుగుదొడ్లు కూలగొట్టి పట్టణాన్ని స్మార్ట్ టౌన్ గా మార్చేస్తానని అప్పటి ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి అనాలోచిత, ఆర్భాట నిర్ణయం తో వీటిని నేలమట్టం చేశారు. ఈ స్థలం మున్సిపాలిటీ కి చెందినదని ఇటీవల బోర్డుకూడా పెట్టారు. ప్రస్తుతం ఖాళీగా వున్న స్థలం తమదేనంటూ ఒక కౌన్సిలర్.... అందుకు మద్దతుగా మున్సిపాలిటీ లోని నాయకుడు ఏకమై బోర్డు పీకిపడేసి. స్థలంలోకి మట్టి తోలించి స్థలాన్ని చదును చేస్తున్నారు. ఇదంతా కమీషనర్ గంగిరెడ్డి కి, మునిసిపల్ టీపీఓ కి తెలిసి జరుగుతున్నవే. స్థానిక ప్రజలు ఈ దురాక్రమణని ప్రశ్నించినా లెక్కచేయడంలేదు. పబ్లిక్ స్థలాన్ని ఎమ్మెల్యే కేశవరెడ్డి అనుచరులు ఆక్రమణ చేస్తుంటే మునిసిపల్ కమీషనర్ చర్యలు తీసుకొంటాడన్న నమ్మకం ప్రజల్లో లేదు. ఎందుకంటే ఆయన ఇప్పటి వరకు ఎమ్మెల్యే అనుచరులు గాని రియల్ ఎస్టేట్ వ్యాపారులుగాని చేసిన ఆక్రమణస్థలాల్లో అడుగుపెట్టిందిలేదు. తక్షణం జిల్లా కలెక్టర్ కల్పించుకొని మున్సిపాలిటీ స్థలాన్ని కాపాడాలని, మునిసిపల్ కమీషనర్, టీపీఓ ల పై తీవ్రంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న అక్షర శ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్ పి యస్ యఫ్) ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కళాశాలలో సమావేశం నిర్వహించారు.రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, జిల్లా కార్యదర్శి బాలు మాట్లాడుతూ మంగళవారం రోజున ఇంటర్ ఆర్.ఐ.ఓ గారు ఆదోనిలోని ఇంటర్ కళాశాలలను సందర్శించడానికి వచ్చారా లేకపోతే మామూళ్లు తీసుకోవడానికి వచ్చారా అని అన్నారు.అలాగే ఇంటర్ అక్షర శ్రీ కళాశాలలో విచ్చలవిడిగా విద్యార్థుల నుండి ఎంసెట్,నీట్ కోచింగ్ ఇలా అనేక సెక్షన్ల పేరుతో ఇంటర్ మొదటి సంవత్సరానికే 60 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని,ప్రభుత్వ నిర్దేశిత ఫీజు కంటే 10 రెట్లు ఎక్కువగా ఫీజులు వసూలు చేస్తున్నా ఆర్.ఐ.ఓ గురువయ్య శెట్టి గారు ఈ కళాశాల పై ఎందుకు చర్యలు తీసుకోలేదని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నియమనిబంధనలను స్వయానా ఆర్.ఐ.ఓ గారే తుంగలో తొక్కి ఇలాంటి ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఆదోని పట్టణంలోని ఇంటర్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు అయిన కాలేజీల భవనాల పరిస్థితి, ఫైర్ ఉపకరణాలు, అద్దె భవనాలైతే లీజు అగ్రిమెంట్లు, ఎఫ్డీఆర్లు లేకుండా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ల్యాబ్ లు అందించకుండా ఇంటర్ కలశాలలను క్లాసులు నిర్వహిస్తున్నారని అన్నారు. వెనుకబడిన ప్రాంతంలో చదువుని ఆసరా చేసుకుని అక్షరాలతో లక్షల్లో వ్యాపారం చేస్తున్న ఇలాంటి కళాశాలలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలలో ఫీజుల పట్టిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్.ఐ. ఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్, రామానాయుడు, రవి.అనిల్.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి చలిచీమల మోహన్ నాయుడుకి నివాళులు అర్పించిన పులివర్తి నాని



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 30, (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలం, కొంగరవారిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి చలిచీమల మోహన్ నాయుడు మృతిచెందారు. విషయం తెలుసుకున్న చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోహన్ నాయుడు కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటి ఎన్నిక...: ఎస్ఎఫ్ఐ




గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రాము, విజయ్ అన్నారు. రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదని ఖాళీగా ఉన్న లెక్చర పోస్టులు భర్తీ చేయకుండా పేద బలుగు బలహీన వర్గ విద్యార్థులను ఎలా చదువుతారని అన్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించడమే మాలక్ష్యం అని చెప్పుకుంటూ మరోవైపు విద్యార్థులకు విద్యకు దూరం చేస్తున్నారని మండి పడ్డారు. అలాగే జూనియర్ కళాశాలలో కూర్చోవడానికి సరైన బెంచులు, క్లాస్ రూముల్లో ఫ్యాన్ లు, త్రాగడానికి నీళ్లు, టాయిలెట్లు కూడా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నా అధికారులకు ఏమాత్రం పట్టంలేదని ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం 22 మందితో కళాశాల నూతన కమిటీ ఎన్నుకొన్నారు కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా వినోద్,రవి ఉపాధ్యక్షులు రఘు, ఉదయ్ కిరణ్ వీరేంద్ర గౌడ్, సురేష్ , సహాయకాదర్శులుగా ప్రమోద్, పెద్దయ్య, రమేష్ గౌడ్, పవన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృపానందం, మోహన్, చక్రవర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

# "ధనుష్ 51" పై ఇంట్రెస్టింగ్ టాక్.!




కోలీవుడ్ గ్లోబల్ హీరో ధనుష్ హీరోగా ఇప్పుడు భారీ చిత్రం "కెప్టెన్ మిల్లర్" ని దర్శకుడు అరుణ్ మాతేశ్వర్ తో చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం రిలీజ్ కి దగ్గర పడుతుండగా దీనితో పాటుగా ధనుష్ తాను చేయబోయే నెక్స్ట్ సినిమాలు పై కూడా దృష్టి పెట్టాడు. మరి ఈ చిత్రాల్లో మన టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ములతో అయితే ఓ సినిమా ధనుష్ కెరీర్ 51వ ప్రాజెక్ట్ గా చేయనున్న సంగతి తెలిసిందే.అయితే ఈ సినిమాని శేఖర్ కమ్ముల ఓ రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుసుంది. అలాగే ఈ సినిమా అంతా పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ లో అలాగే ఓ పొలిటికల్ డ్రామాగా ప్లాన్ చేస్తున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. దీనితో అయితే శేఖర్ కమ్ముల అండ్ ధనుష్ కాంబినేషన్ హిట్టయ్యేలా ఉందనే చెప్పాలి. పైగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కూడా ఓ పాత్ర చేస్తున్నట్టుగా రీసెంట్ గానే కన్ఫర్మ్ చేసిన సంగతి తెలిసిందే.

# ప్రభాస్ కల్కిలో ఊహించని సర్ ప్రైజ్..!



ప్రభాస్ నాగ్ అశ్విన్ కాంబోలో వస్తున్న కల్కి 2898 AD సినిమాలో ఒక స్పెషల్ సర్ ప్రైజ్ ఉంబోతుందని టాక్. సినిమాలో ఇప్పటికే కమల్ హాసన్, అమితాబ్ లాంటి సూపర్ స్టార్స్ నటిస్తుండగా ఈ బజ్ సరిపోదు అన్నట్టుగా ఇప్పుడు సినిమాలో దర్శక ధీరుడు రాజమౌళిని కూడా కేమియో రోల్ చేయిస్తున్నారని టాక్. తన సినిమాలతో టాలీవుడ్ స్థాయిని పెంచుతున్న రాజమౌళి ఆర్ఆర్ఆర్ తో తెలుగు సంగీతానికి ఆస్కార్ వచ్చేలా చేశారు. ఆర్ఆర్ఆర్ సినిమాకు వచ్చింది ఒక్క ఆస్కార్ మాత్రమే అయినా ఆ టైమ్ లో సినిమా గురించి ప్రపంచం మొత్తం మాట్లాడేలా చేశారు. అలాంటి రాజమౌళి హ్యాండ్ ఏ సినిమాలో పడితే ఆ సినిమా లెక్క మారిపోతుంది. పుష్ప సినిమాని కూడా రాజమౌళి చెప్పారనే సినిమాని హిందీలో కూడా రిలీజ్ చేశారు. పాన్ ఇండియా రేంజ్ లో పుష్ప రాజ్ చేసిన బీభత్సం ఏంటో అందరికి తెలిసిందే. తను డైరెక్ట్ చేసిన సినిమాలకే కాదు పాన్ ఇండియా రిలీజ్ అయ్యే ప్రతి తెలుగు సినిమాకు రాజమౌళి ప్రోత్సాహం అందిస్తారు. ఈ క్రమంలోనే కల్కి సినిమాకు కూడా తన సపోర్ట్ అందిస్తున్నారట రాజమౌళి. కల్కి లో రాజమౌళి పాత్ర ఏంటి కేవలం ఆన్ స్క్రీన్ మాత్రమేనా ఆఫ్ స్క్రీన్ లో కూడా జక్కన్న ప్రమేయం ఉంటుందా అన్నది తెలియాల్సి ఉంది. కల్కి 2898 AD సినిమా టీజర్ తోనే సినిమా మ్యాటర్ ఏంటన్నది అర్థమైంది. హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ ప్రాజెక్ట్ చేస్తున్నాడు నాగ్ అశ్విన్. సినిమాలో దీపిక పడుకొనే, దిశా పటాని హీరోయిన్ గా నటిస్తున్నారు. బాహుబలి తర్వాత ప్రభాస్ అన్ని భారీ పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నాడు. అయితే వాటిలో కమర్షియల్ గా సక్సెస్ అయిన సినిమా ఒక్కటీ లేదు. అందుకే కల్కి విషయంలో టార్గెట్ మిస్ అవ్వకూడదని ఫిక్స్ అయ్యారు. కల్కి కన్నా ముందు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో సలార్ అంటూ రాబోతున్నాడు ప్రభాస్. రీసెంట్ గా వచ్చిన ఆదిపురుష్ అంచనాలను అందుకోలేదు కాబట్టి సలార్ పార్ట్ 1 మీదే రెబల్ ఫ్యాన్స్ ఆశల్ని పెట్టుకున్నారు. సలార్ మాస్ కమర్షియల్ మూవీగా వస్తుండగా కల్కి మాత్రం మరో కొత్త ప్రపంచలోకి ఆడియన్స్ ని తీసుకెళ్లేందుకు రెడీ అవుతుంది. కల్కి ముందు 2024 జనవరి రిలీజ్ అనుకోగా అది సమ్మర్ కి వాయిదా వేసినట్టు తెలుస్తుంది.

# నెక్స్ట్ లెవెల్లో "జవాన్" సరికొత్త ట్రైలర్!




బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నయనతార హీరోయిన్ గా దీపికా పదుకోన్ క్రేజీ క్యామియో రోల్ లో నటించిన చిత్రమే "జవాన్". కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు అట్లీ తెరకెక్కించిన ఈ చిత్రంపై మొదటి నుంచి కూడా మంచి హైప్ ఉంది. అయితే ఈ చిత్రం ఇప్పుడు రిలీజ్ కి దగ్గరకి వస్తుండగా ఈ సాలిడ్ ప్రాజెక్ట్ నుంచి అవైటెడ్ ట్రైలర్ ని ఇపుడు షారుఖ్ ఖాన్ అయితే లాంచ్ చేసాడు.మరి తెలుగు హిందీ సహా తమిళ్ లో వదిలిన ఈ ట్రైలర్ డెఫినెట్ గా ఇప్పటివరకు వచ్చిన అన్ని కంటెంట్స్ లో ఈ సినిమా నుంచి ది బెస్ట్ అని చెప్పొచ్చు. లాస్ట్ టైం వచ్చిన జవాన్ ప్రీ వ్యూ కాస్త రొటీన్ గానే అనిపించినా ఇందులో మాత్రం అట్లీ తన మార్క్ ని చూపించాడు. ఎమోషన్స్ కామెడీని పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేసిన అట్లీ కింగ్ ఖాన్ తో కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ అంతకి మించే రాబట్టినట్టుగా అనిపిస్తుంది. ఇక మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కూడా నెవర్ బిఫోర్ రోల్ లో కనిపిస్తుండగా కొన్ని గ్రాండ్ విజువల్స్ అయితే వావ్ అనిపించేలా ఉన్నాయి. దీనితో మొత్తంగా ఈ క్రేజీ ట్రైలర్ కట్ నెక్స్ట్ లెవెల్లో సినిమాపై మరిన్ని అంచనాలు తీసుకొచ్చే దానిలా ఉందని చెప్పడంలో సందేహమే లేదు. ఇక ఈ సెప్టెంబర్ 7న అయితే ఎలా ఉంటుందో డెఫినెట్ గా చూడాల్సిందే.

# మహేష్ బాబు వల్లే నేను ఇలా..!



విజయ్ దేవరకొండ సమంత కలిసి నటించిన ఖుషి సినిమా శుక్రవారం రిలీజ్ అవుతుంది. శివ నిర్వాణ డైరెక్ట్ చేసిన ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మించారు. లవ్ స్టోరీ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా రిజల్ట్ విషయంలో మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ భారీగా చేస్తున్నారు. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ తన ఫ్యాన్స్ తో స్పెషల్ చిట్ చాట్ చేశారు. ఖుషి సినిమా విశేషాలతో పాటుగా తన పర్సనల్ విషయాలను కూడా ఫ్యాన్స్ తో పంచుకున్నారు విజయ్. తనకు హీరో అవ్వాలన్న ఆలోచన వచ్చిన సందర్భం గురించి చెప్పుకొచ్చారు విజయ్. పోకిరి సినిమాలో మహేష్ ఎంట్రీ సీన్ చూసి ఆ టైం లోనే తను హీరో అవ్వాలని ఫిక్స్ అయ్యానని అన్నారు విజయ్. అసలైన హీరోయిజం ఇది అనిపించిందని అందుకే ఆ నిమిషం హీరో అవ్వాలని నిర్ణయించుకున్నా అన్నారు విజయ్. అంతేకాదు తనకు అవకాశం వస్తే ఆ సీన్ ని రీక్రియేట్ చేస్తానని చెప్పారు విజయ్. మహేష్ మీద తనకున్న అభిమానాన్ని ఎప్పుడు చూపిస్తూ వచ్చిన విజయ్ మరోసారి పోకిరి సీన్ తనని హీరోగా మారేందుకు ప్రోత్సాహించింది అని అన్నారు. అంతేకాదు తనకు ఇష్టమైన ఫుడ్ గురించి కూడా చెప్పారు విజయ్. ఇక ఖుషి సినిమా షూటింగ్ టైమ్ లో బాగా ఎంజాయ్ చేశామని సినిమా చాలా బాగా వచ్చిందని అన్నారు విజయ్. ముందు నెల రోజులు డైరెక్టర్ శివతో ఇబ్బందిగా అనిపించింది అయితే ఆ తర్వాత అతనికి సినిమా మీద ఉన్న పిచ్చి తెలిసిందని అన్నారు. సమంత ఈ సినిమా కోసం చాలా సపోర్ట్ చేసిందని ఆమె సినిమాకు ప్లస్ పాయింట్ అన్నారు విజయ్. లవ్, రొమాన్స్, ఎమోషన్ అన్నిటిలో కన్నా తనకు ఈ సినిమా లో ఫన్ బాగా నచ్చిందని అన్నారు. సినిమా ఫస్ట్ హాఫ్ లో వెన్నెల కిషోర్ తో కామెడీ.. సెకండ్ హాఫ్ రాహుల్ రామకృష్ణతో ఫన్ ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తుందని అన్నారు. విజయ్ దేవరకొండ సమంత కలిసి మహానటి లో నటించారు. మళ్ళీ ఈ సినిమా కోసం పని చేశారు. వరుస ఫ్లాపులతో ఫ్యాన్స్ ని నిరుత్సాహ పరుస్తున్న విజయ్ ఖుషితో ఫ్యాన్స్ ని ఎంటర్ టైన్ చేసేందుకు వస్తున్నారు.

# ఆ కమెడియన్ ప్లేస్ లో రాజ్ తరుణ్..!



గోపీచంద్ తో యజ్ఞం, సౌఖ్యం.. సాయి ధరమ్ తేజ్ తో పిల్లా నువ్వు లేని జీవితం సినిమా తీసిన డైరెక్టర్ రవి కుమార్ చౌదరి చాలా గ్యాప్ తర్వాత ఒక సినిమాతో వస్తున్నారు. రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఈ సినిమాకు తిరగబడరా సామి టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాలో రాజ్ తరుణ్ కి జోడీగా మన్నారా చోప్రా నటించింది. సినిమా నుంచి రీసెంట్ గా టీజర్ రిలీజ్ చేశారు. తిరగబడరా సామి టీజర్ ఓకే అనిపించేలా ఉంది. ఇక ఈ సినిమాతో ఎలాగైనా హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు రాజ్ తరుణ్. యువ హీరోల్లో సక్సెస్ రేటులో చాలా వెనకబడి ఉన్నాడు రాజ్ తరుణ్. కథల ఎంపిక లోపమో లేక లక్ కలిసి రాకపోవడమో కానీ రాజ్ తరుణ్ హిట్ కొట్టి చాలా కాలమైంది. ఒక పక్క యంగ్ హీరోలంతా కూడా వెరైటీ సినిమాలతో దూసుకెళ్తుంటే రాజ్ తరుణ్ మాత్రం సైలెంట్ అయిపోయాడు. అందుకే రవి కుమార్ చౌదరితో కలిసి తిరగబడరా సామి సినిమా చేశాడు. అయితే ఈ సినిమా గురించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ సర్కిల్స్ లో వైరల్ గా మారింది. డైరెక్టర్ రవి కుమార్ చౌదరి ఈ సినిమాను ముందు కమెడియన్ సప్తగిరితో చేయాలని అనుకున్నారని.. ఆయన క్లైమాక్స్ విషయంలో అభ్యంతరం చెప్పడంతో డైరెక్టర్ తను అనుకున్నట్టుగానే క్లైమాక్స్ ఉండాలని అన్నారట. సో అలా సప్తగిరి బయటకు వెళ్లి ఆ ప్లేస్ లో రాజ్ తరుణ్ వచ్చాడని చెప్పుకుంటున్నారు. సప్తగిరి కూడా ఈమధ్య కమెడియన్ గా చేస్తూనే సోలోగా సినిమాలు చేస్తున్నాడు. తన మార్కెట్ పెంచుకునే ప్రయత్నంలో సప్తగిరి సెలెక్టెడ్ సినిమాలు చేస్తున్నాడు. అయితే తిరగబడరా సామి సినిమా విషయంలో బయటకు వచ్చిన ఈ విషయంలో ఎంతవరకు నిజం ఉంది. ఆయన కాదన్న సినిమా రాజ్ తరుణ్ కి ఏమాత్రం కలిసి వస్తుంది అన్నది చూడాలి.

ఎంచుకున్న కథని హ్యాండిల్ చేయడంలో తన సత్తా చాటుతూ వస్తున్న డైరెక్టర్ రవి కుమార్ రాజ్ తరుణ్ తిరగబడరా సామితో ఫామ్ లోకి వస్తాడా.. హిట్టు కోసం తపిస్తున్న రాజ్ తరుణ్ ని హిట్ ట్రాక్ ఎక్కిస్తాడా లేదా అన్నది చూడాలి. త్వరలో రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా విషయంలో చిత్ర యూనిట్ చాలా కాన్ఫిడెంట్ గా ఉంది మరి వారు అనుకుంటున్న సక్సెస్ సినిమా అందుకుంటుందా లేదా అన్నది సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.

# సెన్సార్ పూర్తి చేసుకున్న "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి"




టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో, డైరెక్టర్ మహేష్ బాబు పి దర్శకత్వం లో తెరకెక్కుతున్న కామెడీ ఎంటర్టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి. ఈ చిత్రం సెప్టెంబర్ 7, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కి రెడీ అయిపోయింది. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. అదే విషయాన్ని వెల్లడించడానికి మేకర్స్ సరికొత్త పోస్టర్ ను విడుదల చేసారు. ఈ చిత్రంకు సెన్సార్ బోర్డు వారు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. రదన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తెలుగు తో పాటుగా, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా రిలీజ్ కానుంది.

**మాస్టర్ కీ టీవీ ఛానల్**

**మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం**

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కాంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.